18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 9 ఫిబ్రవరి 2025
పేజీలు : 11

## సూపర్‌మార్కెట్లు ప్రజల ప్రాణాలతో చెలగాటం...

### కుళ్లిపోయిన డేట్స్ అమ్ముతున్న కెపిఎన్ ఫ్రెష్ మార్కెట్..







శంకర్‌పల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 8)ః సూపర్‌మార్కెట్లు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ డబ్బును పోగు చేసుకుంటున్నాయి. మిగతా 2లో

### మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు

## సిఆర్‌పి వ్యూహం కార్యక్రమం...






### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 08)ః గ్రామాల్లో మహిళలకు అవగాహన కలిగించి మహిళా స్వయం సహాయక సంఘాలకు బలోపేతం చేసేందుకు సి.ఆర్.పి వ్యూహం కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శనివారం వికారాబాద్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వీడియో కాన్ఫరెన్సు హాలు నందు ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సి.ఆర్.పి మహిళలతో మాట్లాడారు. మిగతా 3లో

### కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా

## కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు
- రాచకొండ సీపీ సుధీర్ బాబు, ఐపీఎస్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08)ః ఫిబ్రవరి 24 నుండి మార్చి 1 వరకు జరిగే కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, భక్తులకు కలగవచ్చే అసౌకర్యాల నివారణపై రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, ఐపీఎస్ సమీక్ష నిర్వహించారు. నేరేడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన సమన్వయ సమావేశంలో విద్యుత్, వైద్య ఆరోగ్యం, రోడ్లు-భవనాలు, మునిసిపల్, దేవాదాయ శాఖల అధికారులు పాల్గొన్నారు. మిగతా 3లో

## బస్తీ దవాఖాన ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా

- డ్వాక్రా మహిళ భవన నిర్మాణం
- నిరుపేదలకు అతి చేరువలో బస్తి దవాఖానాలు






బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 08):మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ గ్రామం 25వ డివిజన్లో బస్తీ దవాఖాన స్థానిక మాజీ కార్పొరేటర్ తోపాటు ప్రజా ప్రతినిధులు ప్రాథమిక ఆరోగ్య వైద్యులు తో కలిసి మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా రెడ్డి మాట్లాడుతూ... మిగతా 2లో

## మునగనూర్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 08) : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత చింతనతో మెలగాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం తుర్క యంజాల్ మున్సిపాలిటీ పరిధి మునగనూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మిగతా 2లో

## రాపిడో రైడర్లు కాదు... చైన్ స్నాచర్లు...!

- ఒంటరి మహిళలే టార్గెట్..
- కన్ను పడిందా కనుమరుగే
- చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న నిందితుల అరెస్టు
- పట్టణ సిఐ విజయ్ కుమార్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08): 2 లో

# రాపిడో రైడర్లు కాదు... చైన్ స్నాచర్లు...!




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08): వారిద్దరు రాపిడో రైడర్లు... దొంగతనం చేయడం కోసం ఒంటరి మహిళలను వారు టార్గెట్‌గా ఎంచుకుంటారు.. ఒక సారి వారి దృష్టి ఒంటరి మహిళపై పడిందంటే చాలు పక్కాగా స్కెచ్ వేసి ఒంటిపై ఉన్న బంగారాన్ని దోచుకోవడం వారి ప్రవృత్తి.. పక్కనే కూర్చుని తోటి ప్రమాణికుడిలా నటించి ఒకరు దొంగతనానికి పాల్పడితే.. మరొకడు అక్కడి నుండి పరారయ్యేందుకు ప్రణాళికా బద్ధంగా బైక్‌పై సిద్ధంగా ఉంటాడు.. ఇలా మహిళల మెడపై బంగారు చైన్‌లను తస్కరించి పరారైన నిందితులను షాద్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పట్టణ సిఐ విజయ్ కుమార్ కేసుకు సంబందించిన వివరాలు వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన సద్దుల విజయలక్ష్మి గత నెల 5న తన తల్లితండ్రుల గ్రామమైన మొగిలిగిద్ద కు వెల్లేందుకు షాద్‌నగర్ బస్టాండ్ వద్ద ఆటోలో ఎక్కింది. అయితే మొగిలిగిద్ద గ్రామం సమీపంలోనికి రాగానే ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తి ఆటో పక్కకు ఆపాలని చెప్పాడు. ఆటో ఆగిన వెంటనే విజయలక్ష్మి మెడలో ఉన్న రెండు న్నర తులాల పుస్తెల తాడును లాగి తెంచుకుని సమీపంలో ఉన్న బైక్‌పై ఎక్కి పరారయ్యాడు. ఈ విషయమై విజయలక్ష్మి అదే రోజు షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన శంషాబాద్ సిసిఎస్, షాద్‌నగర్ పోలీసులు సాంకేతిక ఆధారాలతో శుక్రవారం ఇద్దరిని అదుపులోనికి తీసుకున్నారు. ఇందులో హైదరాబాద్‌లోని తెల్లాపూర్‌లో నివాసం ఉంటూ రాపిడో రైడర్‌గా పనిచేస్తున్న కర్నూలు జిల్లా నందికొట్కూరు మండలం మండ్లెం గ్రామానికి చెందిన బెస్త పవన్ కళ్యాణ్, యూసుఫ్‌గూడ కృష్ణానగర్‌లో నివాసం ఉంటూ రాపిడో రైడర్‌గా పనిచేస్తున్న కర్నూలు జిల్లా జూపద్‌బంగ్లా మండలం తంగదంచ గ్రామానికి చెందిన సంజపోగు జాషువాలను పోలీసులు విచారించడా నేరాన్ని అంగీకరించారు. నిందితుల వద్ద నుండి పోలీసులు రూ. 3 లక్షల విలువైన రెండు న్నర తులాల పుస్తెలతాడు, రెండు మొబైల్ ఫోన్లు, పల్సర్‌బైక్‌ను స్వాదీనం చేసుకున్నారు. శంషాబాద్ డిసిపి రాజేశ్, అడిషనల్ డిసిపి రామ్‌కుమార్, సైబరాబాద్ క్రైమ్ డిసిపి నరసింహగౌడ్, ఏసిపి శశాంక్ రెడ్డి, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ పవన్, సిసిఎస్ ఎస్‌ఐ అవినాశ్ బాబు, షాద్‌నగర్ ఏసిపి ఎన్‌సిహెచ్ రంగస్వామి పర్యవేక్షణలో పట్టణ సిఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, డిటెక్టివ్ ఎస్‌ఐ శరత్‌కుమార్ , సిబ్బంది మోహన్, కరుణాకర్, జాకీర్, రాజు, రఫీలు కేసును చేదించడంలో చాకచక్యంగా వ్యవహరించినట్లు వారికి తగిన రివార్డులు అందిస్తున్నట్లు తెలిపారు.




# గ్రామాల అభివృద్ధి, ప్రజాసంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## ★కడ్తాల్‌లో రూ.35లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు భూమిపూజలో ఎమ్మెల్యే కసిరెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08): గ్రామాల అభివృద్ధి ప్రజాసంక్షేమానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసున్నదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తెలంగాణలో గత ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13నెలల కాలంలోనే కోట్ల రూపాయల నిధులతో ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. కడ్తాల్ మండల కేంద్రంలో సిఆర్ఆర్ , సిడిఎఫ్ ద్వారా 35 లక్షల రూపాయల నిధులతో చేపట్టే సీసీ రోడ్లు, అండర్‌డ్రైనేజీ నిర్మాణాలకు శనివారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఏఎమ్‌సి చైర్మన్ యాట గీతనర్సింహ్మముదిరాజ్, డిసిసి అధికారప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక అధికారులు, నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కడ్తాల్ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. గత ప్రభుత్వ పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందని కసిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్‌సి వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఎంపిడిఓ సుజాత, గ్రామ కార్యదర్శి అల్లాజీ, డిసిసి ప్రధాన కార్యదర్శి బీక్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు బీచ్యా నాయక్, హన్మనాయక్, వెంకటేష్, రామకృష్ణ, లక్ష్మయ్య, పోతుగంటి అశోక్, యాదయ్య, రామచందర్ నాయక్,జహంగీర్ అలి, జాహంగీర్ బాబా, బ్రహ్మాచారి, వెంకటయ్య, సత్యం యాదవ్, వేణు పంతులు, మల్లయ్య, చందోజీ, యాదగిరి రెడ్డి, బిక్షపతి, శంకర్, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి లకృతి నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ రూ.75వేల ఆర్థిక సహాయం

## ★మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలు, తాండాలకు చెందిన 15 కుటుంబాలకు రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేసిన మాజీ జడ్పిటిసి దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08): కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను శనివారం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా కర్కల్‌పహాడ్ మాజీ ఎంపిటిసి సభ్యులు పాత్లావత్ లచ్చిరాంనాయక్, వివిధ గ్రామాల నాయకులతో కలిసి ఆయన మండల పరిధిలోని సాలార్‌పూర్ గ్రామంలో సాయిలు, నార్లకుంట తండా, వంకరాయి తండాలలో ఇస్లావత్ కేస్లి, ఆంగోత్ అఖిల, శంకర్, సోమ్లా, బిచాని, దేవ్‌సింగ్, భాస్కర్ కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా వాసుదేవ్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నారంలో శుక్రవారం సాయంత్రం మృతిచెందిన శివ మృతదేహాన్ని దశరథ్‌నాయక్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి మృతుడి కుటుంబీకులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మండలపరిధిలోని. చల్లంపల్లి గ్రామపంచాయతీలో మంగళపల్లి యాదయ్య, ఏదుల పెంటయ్య, రేవల్లి సాలమ్మ, గాన్గుమర్ల తాండలో నేనావత్ రవి, కడ్తాల్ మండల కేంద్రంలో వరికుప్పల బాలయ్య కుటుంబ





సభ్యులను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. మండల వ్యాప్తంగా శనివారం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దశరథ్‌నాయక్ మొత్తంగా 75వేల రూపాయలను మృతుల కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు లచ్చిరామ్‌నాయక్, ప్రియా రమేష్,, మక్తమాధారం మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచన సాయిలు,వాసుదేవ్‌పూర్ మాజీ సర్పంచ్ పాత్లావత్ నరేందర్‌నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పూజా దేవా, కృష్ణయ్య నాయకులు రామచందర్, బాబా, జంగయ్య, రమేష్, శ్రీను, గోపాల్, రమేష్ , భాస్కర్, రమేష్, రాజు, మల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్‌మార్కెట్లు ప్రజల ప్రాణాలతో చెలగాటం...

**మొదటిపేజీ తరువాయి...** శంకర్‌పల్లి మండలం మోకిలా విలేజ్‌లో ఉన్న కెపిఎన్ ఫ్రెష్ సూపర్ మార్కెట్ నాణ్యత లేని ఫుడ్‌ని సరఫరా చేస్తుంది. శనివారం మోకిలా విలేజ్‌కి చెందిన ఓ వ్యక్తి తన కూతురుకి ఉపిరితిత్తులు ఇన్ఫెక్షన్ రాగా డాక్టర్ మంచి ఫుడ్ తీసుకోవాలని అనడంతో కెపిఎన్ ఫ్రెష్ సూపర్ మార్కెట్‌లో న్యూట్రిజ్ కంపెనీకి చెందిన డేట్స్‌ని కొని తన కూతురుకి ఇవ్వగా కొన్ని తినగా మరి కొన్ని కుళ్లిపోయి, పాడైపోవడంతో వెంటనే కెపిఎన్ ఫ్రెష్ సూపర్ మార్కెట్ యాజమాన్యాన్ని ప్రశ్నించగా కంపెనీ వారికి మెయిల్ పెట్టాలని, కాల్ చేయాలని పొంతన లేని సమాదానం చేస్తూ భాద్యతారహితంగా ఉన్నారని కస్టమర్ తెలిపారు. ఇష్టానుసారంగా జవాబులు చెప్తూ కస్టమర్‌పైనే విరుచుకుపడ్డారు. ఇలాంటి ఫుడ్ ఉత్పత్తులను అమ్ముతున్నా కూడా ఫుడ్ సెఫ్టి అధికారులు కళ్లకు గంతలు కట్టుకొని ఉన్నారని, ప్రశ్నించేవారు లేక సూపర్ మార్కెట్లు సోమ్ము చేసుకుంటున్నాయని అన్నారు. కెపిఎన్ ఫ్రెష్ సూపర్ మార్కెట్ ఇష్టాను సారంగా తక్కువ రెట్లు అని రేట్లు తగ్గించి, ఆఫర్‌లు పెట్టగా సామాన్యులు వాటిని కొనుగోలు చేసి ఆనారోగ్యాల పాలవుతున్నారు. వెంటనే ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కెపిఎన్ ఫ్రెష్ సూపర్ మార్కెట్‌పై రైడ్ చేసి ప్రజల ఆరోగ్యాలని కాపాడాలని అన్నారు. పైన చూస్తే పటారం లోన చూస్తే లోటారం అన్న చందంగా ఉందని అన్నారు. ప్రశ్నించేవారు లేక వీరి ఆగడాలకు అంతు లేకుండా పోయిందని, ప్రతి ఒక్కరు ఏదైనా కొన్నప్పుడు అది సరాగా ఉందా లేదా అని చెక్ చేసుకోవాలని అన్నారు. ఏదైనా ఉంటే వెంటనే మొకం మీద అడిగి మళ్లి కుళ్లిపోయిన ఆహారాలను అమ్మకుండా చూడాలని కొరారు. అధికారులు ఇలాంటివి పట్టించుకొకుండా ఉండడంతో వారికి రెక్కలు వచ్చాయని కనీసం పేద ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని పనిచే యాలని అన్నారు. తక్కువ రేట్లు పెట్టి జనాల సోమ్ము దొచుకొని, మనకు ఆనారోగ్యం ఇస్తూ ఆసుపత్రిలో లక్షలు పోస్తూ ప్రాణాలను కాపాడుకొవాల్సి వస్తుందని, ఈ వైఖరి మారాలి అని ప్రభుత్వం పట్టించుకొని కెపిఎన్ ఫ్రెష్ సూపర్ మార్కెట్‌పై చర్యలు తీసుకొవాలని లేకపోతే పెద్ద ఎత్తున ముందుకు వెళ్లి ప్రతి కస్టమర్‌తో నిరసనలు చెపట్టి అంతుచూస్తాం అని అన్నారు

## బస్తీ దవాఖాన ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా

**మొదటిపేజీ తరువాయి...** నిరుపేదలు జబ్బు చేస్తే వైద్య ఖర్చులు భరించలేరని అట్టివారిని దృష్టిలో ఉంచుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నియోజకవర్గానికి 10 బస్తీ దవఖానాలు, 8 అర్బన్ హెల్త్ సెంటర్లు తీసుకురావడం జరిగిందని అందులో భాగంగా శనివారం అల్మాస్గూడలో బస్తి దవాఖన ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అతి తొందరలోనే బడంగ్పేట్ లో 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని పూర్తి చేసుకుని ప్రారంభించుకుందామని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా డ్వాక్రా భవనాన్ని ప్రారంభించి,2010సం..లో డ్వాక్రా భవనం నిర్మించారని అది ఇక్కడ చాలా చిన్నగా ఉండటం వల్ల మహిళలందరూ కూర్చోవడానికి వీలు లేకుండా ఉండేది, సరైన మౌలిక వసతులు టాయిలెట్లు మంచినీటి వసతి లేకపోవడం బాధాకరం అనిపించింది అన్నారు. స్థానిక మాజీ కార్పొరేటర్ ముత్యాల లలిత కృష్ణ మాట్లాడుతూ... ఈ విషయాలని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేసి అదనంగా భవన నిర్మాణాన్ని చేపట్టి ఇతర మరమ్మతులు చేయించారన్నారు. 25వ డివిజన్ డ్వాక్రా మహిళ సభ్యులందరూ స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి. వెంకటేశ్వర్, జిల్లా బస్తీ దవఖాన ఇంచార్జ్ వినోద్ కుమార్, డాక్టర్ గీత, బాలాపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలమణి, స్థానిక మాజీ కార్పొరేటర్ లలిత కృష్ణ, డాక్టర్ గాయత్రి,డాక్టర్ అఖిల, డిపిఎమ్ఓ అక్రమ్, వైద్య సిబ్బంది పున్న శ్రీనివాస్, రంజిత్, ఇటుకల రాజేందర్ రెడ్డి, కమలాకుమారి, అజయ్ కుమార్, సాయి గౌడ్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు సూర్ణ గంటి అర్జున్, ఏనుగు రామిరెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, పెద్ద బావి శోభ ఆనంద్ రెడ్డి, నాయకులు తుఫాన్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, మరియు ఇతర మాజీ కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళా లు, కాలనీవాసులు డ్వాక్రా మహిళలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## మునగనూర్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి హెూమం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొనాలని, మునగనూరులో నిర్మించే శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని మరో తిరుమల తిరుపతి దేవస్థానంలా తీర్చిదిద్దుతామని అన్నారు.పరిసర ప్రాంతల నుండి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరా చారి,మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, తాజా మాజీ కౌన్సిలర్లు కోశికె ఐలయ్య, వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, నక్క శివలింగం గౌడ్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి యాదిరెడ్డి,యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, నాయకులు వంగేటి గోపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి,పుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, బచ్చిగళ్ళ రమేష్, వద్దిగళ్ళ బాబు, కొంతం యాదిరెడ్డి, నక్క శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు



***మొదటిపేజీ తరువాయి...*** భద్రతా ఏర్పాట్లు మరియు భక్తుల సంక్షేమం:రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

★ విఐపి లతో పాటు సాధారణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి.

★ మహిళలు, పిల్లలు, వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు కల్పించాలని సూచించారు.

★ వైద్య బృందం అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సేవల కోసం అంబులెన్స్, వైద్య బృందాలు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.

★ వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని సురక్షితమైన తాగునీరు, ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు విస్తృతంగా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

★ ఆలయ పరిసరాల్లో పారిశుధ్య ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మహిళల కోసం ప్రత్యేక మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఆలయ పరిసరాల్లో నిఘా మరియు భద్రతా చర్యలు:

★ మద్యం సేవనాన్ని పూర్తిగా నిషేధించి, గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు.

★ ఆలయ పరిసరాల్లో ప్రాణాంతక పాములు సంచరించే అవకాశం ఉన్నందున, పాములు పట్టే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

★ భక్తులు చెరువుల్లో ప్రమాదవశాత్తు పడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సూచించారు.

★ భారీ వాహన రద్దీని నియంత్రించేందుకు సైన్ బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ పోలీసుల నియామకం చేపట్టాలని పేర్కొన్నారు.

★ డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి, ట్రాఫిక్ నియంత్రణ మరింత పటిష్టంగా చేపట్టాలని ఆదేశించారు.

సీసీటీవీ మానిటరింగ్ మరియు ప్రత్యేక భద్రతా బందోబస్తు:

★ ఆలయ ప్రాంగణం మొత్తం సీసీటివి కెమెరాలతో నిఘా ఉంచాలని, కమాండ్ కంట్రోల్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు.

★ మహిళా భక్తుల రక్షణ కోసం షీ టీమ్స్ బృందాలు విధుల్లో ఉంటాయని తెలిపారు.

★ విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.అగ్ని ప్రమాద నివారణ చర్యలు తగిన విధంగా చేపట్టాలని ఫైర్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు.

సమన్వయంతో బ్రహ్మోత్సవాల నిర్వహణ: కీసరగుట్ట బ్రహ్మోత్సవాల విజయవంతమైన నిర్వహణ కోసం పోలీసు శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సుధీర్ బాబు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మల్కాజ్‌గిరి డీసీపీ పీవీ పద్మజ, క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ నరసింహారెడ్డి, అడ్మిన్ డీసీపీ ఇందిర,ఎస్వోటి డీసీపీ రమణారెడ్డి, ట్రాఫిక్ డీసీపీ మల్లారెడ్డి, సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి, అదనపు డీసీపీ శివకుమార్,దమ్మాయి గూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు సిఆర్‌పి వ్యూహం కార్యక్రమం...

***మొదటిపేజీ తరువాయి...*** మహిళా సంఘాల బలోపేతంకు సి ఆర్ పి వ్యూహం కార్యక్రమం జిల్లాలో ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.మన రాష్ట్రంలో మన ప్రాంతం లో సి.ఆర్.పి.లు గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతం చేసేందుకు సి.ఆర్.పి.వ్యూహం మహా సమాఖ్య, స్తంభాద్రి మహా సమాఖ్య,ఓరుగల్లు మహా సమాఖ్య లకు చెందిన సి.ఆర్.పి.లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.ఒక గ్రూప్ లో ముగ్గురు చొప్పున 15 బృందాలు, 45 మంది మహిళలు ఉంటారని, జిల్లాలో ధారూర్, దోమ, వికారాబాద్, మర్పల్లి, మోమిన్‌పేట మండలాల్లో మహిళా సంఘాలకు సి.ఆర్.పి.లు మహిళా సంఘాల ఏర్పాటు, ప్రోత్సాహం,బలోపేతం చేయుటకు 8 రోజులు కేటాయించిన గ్రామాలకు వెళ్లి మహిళలకు అవగాహన,శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... సి.అర్.పి.లు, లద్దక్ ,జార్ఖండ్,చత్తీస్ ఘడ్,త్రిపుర, గోవా,ఇతర రాష్ట్రాల్లో మహిళలకు సంఘాల ఏర్పాటు పై శిక్షణ నిచ్చారని, వికారాబాద్ జిల్లా లో కుడా మహిళలకు అవగాహనా కల్పించాలని అన్నారు. గ్రామాలలో మహిళలకు అప్పులు, పొదుపుల పై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్, అడిషనల్ డిఆర్‌డిఏ సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం వాయిదా

### త్వరలో కొత్త షెడ్యూల్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(ఫిబ్రవరి,08):ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సూచనల మేరకు, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. టి. రఘునాథ స్వామి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డా. ఎం. సరస్వతి కీలక ప్రకటన విడుదల చేశారు. ఫిబ్రవరి 10, 2025న జరగాల్సిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం మరియు ఫిబ్రవరి 17, 2025న జరగాల్సిన మాప్–అప్ రౌండ్ అనివార్య కారణాల వల్ల వాయిదా వేయబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వెల్ఫేర్ హాస్టళ్లు, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలు, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు వంటి ప్రాంతాల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినప్పటికీ, అనివార్య కారణాల వల్ల తాత్కాలికంగా నిలిపివేశామని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలకు విజ్ఞప్తి:జిల్లాలోని అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, విద్యాసంస్థలు, ప్రజలు ఈ మార్పును గమనించి, కొత్త షెడ్యూల్ త్వరలో ప్రకటించబడనుందని అధికారులు తెలిపారు.

# అలియాబాద్‌లో బీజేపీ విజయోత్సవం

### ★ సంబరాల్లో మునిగిన కార్యకర్తలు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 08): దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా శామీర్‌పేట మండల బీజేపీ ఆధ్వర్యంలో అలియాబాద్ చౌరస్తా వద్ద భారీ సంబరాలు నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్ నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని విజయోత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొరివి కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా బీజేపీ తిరుగులేని విజయపథంలో దూసుకుపోతుందనీ, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ అధికారాన్ని కైవసం చేసుకోవడం ఖాయమని పేర్కొన్నారు. ప్రజల ఆదరణ, అభిమానం బీజేపీ బలానికి నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కైరా యాదగిరి, మాజీ బీజేవైఎం అధ్యక్షుడు శరత్ కుమార్, బ్రహ్మానంద రెడ్డి, మంచినీళ్ల లక్ష్మణ్, రమేష్, నీరుడి అశోక్, నరేష్, అల్లం శీను తదితరులు పాల్గొన్నారు. బీజేపీ తెలంగాణలో మరింత బలోపేతం కావడానికి కార్యకర్తలు మరింత సమిష్టిగా కృషి చేయాలని నేతలు పిలుపునిచ్చారు.

# తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఖండించిన ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్

### ★ ఇలాంటి ద్వేషపూరిత వ్యాఖ్యలు బీసీ సమాజానికి హాని చేసే అవకాశముంది



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( ఫిబ్రవరి, 08):వరంగల్ బీసీ యుద్ధభేరి సభలో తీన్మార్ మల్లన్న ఒక నిర్దిష్ట కులాన్ని లక్ష్యంగా చేసుకుని చేసిన అసభ్యకర, ద్వేషపూరిత వ్యాఖ్యలు సమాజానికి మేలు చేయవని బీసీ నాయకుడు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించి, బీసీ ఉద్యమాన్ని అందరినీ కలుపుకొని ముందుకు తీసుకువెళ్లాలని శనివారం కోరారు.పెద్దల సభలో ఉన్న వ్యక్తిగా మరింత హుందాగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన తీన్మార్ మల్లన్న ఇలా మాట్లాడటం దారుణం, బాధాకరం అని వెంకటేశ్వర్లు యాదవ్ వ్యాఖ్యానించారు. ఇలాంటి వ్యాఖ్యలు బీసీ సమాజానికి తీవ్ర నష్టం కలిగించే అవకాశం ఉందని, బీసీ వర్గాల ప్రజలు, విద్యార్థులు, మేధావులు, నాయకులు సమిష్టిగా స్పందించాలని పిలుపునిచ్చారు. బీసీ వర్గాల ప్రజలను విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో మరింత చైతన్యవంతులను చేయడం, హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని గట్టి పట్టంతో ముందుకు తీసుకువెళ్లడం అత్యవసరమని ఆయన సూచించారు. సమాజాన్ని విభజించే వ్యాఖ్యలను నిరసిస్తూ, బీసీ ఐక్యత కోసం అందరూ కృషి చేయాలని కోరారు.

## యాదవ సంఘం మండల అధ్యక్షునిగా కాటం రామచంద్రయ్య



పూడూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08): యాదవుల ఐక్యతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు యాదయ్య పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని రాకంచెర్ల యోగానంద లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో మండల నూతన కమిటీ అధ్యక్షునిగా కాటం రామచంద్రయ్యను, ఉపాధ్యక్షులుగా కావలి అశోక్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యాదవుల హక్కుల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన యాదవ సంఘం మండల అధ్యక్షులు కాటమరాం చంద్రయ్య మాట్లాడుతూ.. యాదవులందరిని సంఘటితం చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు జిల్లా అధ్యక్షులు తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు అందరి సహకారంతో ముందు తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దశరథ్ నర్సింలు, జనరల్ సెక్రెటరీ ఆంజనేయులు, ప్రవీణ్, లింగం, శ్రీనివాస్, అంజయ్య, నాయకులు రామ్ గోపాల్, అంబటి రాజు, నర్సింలు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ కోటపై కాషాయ జెండా

### ★ బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల శివకుమార్



యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08): మండలం శనివారం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి గెలుపు చరిత్రత్మక విజయం అన్నారు, భారతప్రధానమంత్రి నరేంద్ర మోడీపై నమ్మకంతోనే ఢిల్లీ ప్రజలు భారతీయ జనతా పార్టీని గెలిపించారు,త్వరలో తెలంగాణలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలం వ్యాప్తంగా బీజేపీ అభ్యర్థులు విజయం సాధిస్తామని ఆ పార్టీ మండలం అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఆకుల శివకుమార్ అన్నారు,చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి,సీనియర్ నాయకులు యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,రాష్ట్ర కార్యదర్శి యు రమేష్ కుమార్,శివరాజ్,పాండు గౌడ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎన్నికలలో మండల స్థాయిలో ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేస్తాం అన్నారు.

# క్రీడలతోనే శారీరక ఆరోగ్యం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08):క్రీడలలో క్రీడలతోనే శారీర దాడుర్యం మానసిక ప్రశాంతత లభిస్తుందని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేష్ అన్నారు. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ మ్యాచ్ నిర్వహించారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ ను ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వగ్గు మహేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్ని టీములకు టీ షార్ట్స్ ను వగ్గు మహేష్, షీల్డ్స్ లను రమేష్, మొదటి బహుమతి పాపిశెట్టి రాము, పవన్ కుమార్ద్వితీయ బహుమతి మహేందర్, ఆర్గనైజర్లు జగన్, మనోహర్ రెడ్డి, రాజు, రవి, చాంద్ పాషా, సురేష్, పవన్, గుజ్జరి గోపి, సందీప్, ఎంఈఓ పాండు, ఉపాధ్యాయులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకున్ని కలిసిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ చెన్నకేశవులు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08): ఇటీవలే పార్మ కంపెనీ కేసు లో జేలుకు వెళ్లి వచ్చిన బీఅర్ఎస్ నాయకుడు సురేష్ ని మార్యదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసిన కొడంగల్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ చెన్నకేశవులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా పని చేయాలి

▶▶ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి ▶▶ మండల బిజెపి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న శ్రీరాములు యాదవ్





మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 8): స్థానిక సంస్థ ఎన్నికలలో గె లిపే లక్ష్యంగా పనిచేయాలని నాయకులకు ,కార్యకర్తలకు రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి,మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్‌లు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని నాగారం గ్రామంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు యదీష్ ఆధ్వర్యంలో మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.అనంతరం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలిచిన సందర్భంగా నాగారం చౌరస్తాలో నిర్వహించిన బిజెపి విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలను విస్మరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, పథకాలను అమలు చేయకుండా ఎన్నికలకు వస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.ప్రతి ఒక్కరూ బీజేపీ గెలిచే వరకు పోరాడాలని తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 27 సంవత్సరాల తర్వాత ఘన విజయం సాధించిందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కనీస డిపాజిట్ కూడా రాలేదని, ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ మరియు రాహుల్ గాంధీ దొంగ హామీలను నమ్మకుండా అవినీతిపరులను ఓడించారని తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో భాగస్వాములైన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నాడు తెలంగాణ ప్రజలు బొంద పెడితే నేడు అదే కేసులో నిందితులుగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని ఢిల్లీ ప్రజలు బొంద పెట్టారని అన్నారు. ప్రజలు చాలా చైతన్యవంతులని అవినీతిపరులను ఓడించి నిజాయితీగల భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇస్తున్నారని, నరేంద్ర మోడీ చేసే పనులే చెప్తారని చెప్పిన పనులను పూర్తి చేస్తారని గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణలో కూడా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించే విధంగా రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలను సిద్ధం చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ మండల ఎంపీపీ కుండే వెంకటేష్, మాజీ మండల అధ్యక్షులు మాధవచారి, మాజీ ఎంపిటిసి సుదర్శన్ యాదవ్, జిల్లా నాయకులు యాదయ్య గౌడ్, మాజీ సర్పంచ్ లు శంకర్, కాసుల సురేష్, శైలజ శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు కుండే కుమార్, శ్రీనివాస్ యాదవ్, రఘువీర్, శ్రీశైలం, ప్రభాకర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు బిజెపి, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పామెనలో ఘనంగా బోనాల ఉత్సవాలు –ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే





చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 8)ః చేవెళ్ల మండలంలోని పామెన గ్రామంలో శనివారం మైసమ్మ, దుర్గమ్మ, సరోజినమ్మ గ్రామ దేవతల బోనాల ఉత్సవాలు గ్రామస్తులు, మహిళలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలను ముస్తాబు చేసి డప్పుల దరువులు, పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపు నిర్వహించి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ బోనాల ఉత్సవాలకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. పామెన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్‌రెడ్డి వారికి స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పండుగలు గ్రామస్తులందరూ కలిసిమెలిసి జరుపుకోవాలని సూచించారు. పార్టీలకతీతంగా ఉత్సవాలు జరుపుకుంటే స్నేహాసంబంధాలు మెరుగుపడుతాయన్నారు. అమ్మవార్ల ఆశీస్సులు గ్రామంపై ఎల్లప్పుడు ఉండాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు ఎర్ర గోపాల్, గౌండ్ల యాదయ్య, విజయ్, వెంకటేష్, కృష్ణమోహన్, కరుణాకర్‌రెడ్డి, గ్రామస్తులు, మహిళలు తదితరులు ఉన్నారు.

## పుప్పాలగూడాలో ప్రో హెల్త్ మల్టి స్పెషాలిటీ క్లీనిక్ 2వ బ్రాంచ్ ప్రారంభం



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 8)ః మణికొండ మున్సిపల్‌లోని పుప్పాల గూడాలోని వీరమళ్ల అజయ్‌గౌడ్ మరియు డాక్టర్ సందీప్ ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రో హెల్త్ మల్టి స్పెషాలిటీ క్లీనిక్ 2వ బ్రాంచ్‌ను ముఖ్య అతిధిగా మాజీ మినిస్టర్, జహిరాబాద్ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఆక ం చంద్రశేఖర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అజయ్ మరియు సందీప్ రెడ్డిని అభినందించారు. స్థానికులకు అన్ని రకాల చికిత్సలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. హస్పిటల్ మీద ప్రజలకు ఉన్నా బయాలను దూరం చేసి అందరికి అందుబాటులో ఉండాలని కొరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రప్రియ, ప్రమీల, డాక్టర్ మానస, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయిదీప్, డాక్టర్ పద్మిని, డాక్టర్ షపి, డాక్టర్ శైలజతో పాటు సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో బిజెపి ఘన విజయం పట్ల మాడ్గులలో సంబురాలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08): ఢిల్లీ అసెంబ్లి ఎన్నికల్లో 47 స్థానాల్లో భారతీయ జనతాపార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించి అధికారం కైవసం చేసుకోవడం పట్ల శనివారం బిజెపి మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్దకు వివిధ గ్రామాల బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు, కార్యకర్తలు చేరుకొని ప్రధాని నరేంద్రమోది, బిజెపికి అనుకూలంగా నినాదాలు చేస్తూ బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు పెద్దయ్యయాదవ్ మాట్లాడుతూ గడిచిన 27యేండ్ల అనంతరం ఢిల్లీ శాసనసభకు భారతీయజనతాపార్టీ నేతృత్వంలో ప్రభుత్వం అధికారాన్ని దక్కించుకున్నట్లు తెలిపారు. దేశపరజలంతా నరేంద్రమోది పాలనను కోరుకుంటున్నారనేందుకు ఢిల్లీ అసెంబ్లీ ఫలితాలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు సూధిని శివరాంరెడ్డి, బిజెపి మండల మాజీ ఉపాధ్యక్షులు ఎర్కలి కాటంగౌడ్, బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు రెడ్డమోని జంగయ్యయాదవ్, జక్కుల జంగయ్య యాదవ్, ఎమ్మె పర్వతాలు, ఆంజనేయులు, ఎమ్మె కృష్ణ,, బెల్లంకొండ కృష్ణ, అదిమల్ల గిరి, కొత్తపల్లి యాదయ్య, కేశమోని కృష్ణ, ఈర్లపల్లి మధు, ఈరమల్ల శ్రీనివాస్‌గౌడ్, గొర్రె శ్రీను,పెంటయ్య, కృష్ణయ్య, మెట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలోని ఒకటవ వార్డులో ప్రజలకు మంచినీటిని చేరువ చేయాలి

– మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఒకటవ వార్డులో ప్రజలకు మంచినీటి సదుపాయాన్ని అందించేందుకు రిజర్వాయర్లను ప్రజలకు అందుబాటులోకి తేవాలని మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, రమణారెడ్డిలు అన్నారు. ఈ మేరకు అధికారులను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా రెండు రిజర్వాయర్లు ఉన్నాయని, కానీ వాటిని అందుబాటులోకి తీసుకురావడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. దీంతో ప్రజలు నీటి సమస్యతో అనేక అగచాట్లు పడుతున్నట్లు వివరించారు. నిత్యం నీటి కోసం ప్రతి నెల రూ.1500 లకు వెచ్చించి నీటిని కొనుగోలు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు చుక్కనీరు అందక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. ఈ మేరకు మంచినీటి కోసం పలుమార్లు వినతపత్రాలు ఇచ్చినా ఉన్నతాధికారులు ఎవరూ పట్టించుకోలేదన్నారు. స్థానికంగా వార్డు పరిధిలోని వెంకటేశ్వర నగర్, విద్యానగర్ ఫేస్ 2, శివసాయి నగర్ డీఎంఆర్ విష్ణుపురి కాలనీ, వాల్మీకి నగర్, దత్తాత్రేయ నగర్, రంగారెడ్డి నగర్, సుబ్రమణ్యం ఫేస్ 4, ఇందిరమ్మ కాలనీలోని పలు కాలనీలలో నీరు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఈ మేరకు అధికారులు సానుకూలంగా స్పందించారన్నారు.

## ఢిల్లీ విజయంతో బీజేపీ నేతల సంబురాలు



కందుకూరు,మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 08): డిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో అద్భుత విజయం సాధించిన భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలో నూతనోత్తేజం వెల్లివిరిసింది. శనివారం వెలువడిన ఎన్నికల ఫలితాలతో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో కందుకూరు మండల కేంద్రంలో బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ... డిల్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్రమోడి విశ్వాసానికి ప్రతీక నిలిచాయన్నారు. 27 సంవత్సరాల తరువాత డిల్లీ పీఠంపై కాషాయ జెండా ఎగరడం కార్యకర్తలు, నాయకుల శ్రమ, కృషి ఎంతో ఉందన్నారు. డిల్లీలోనే కాదు తెలంగాణ రాష్ట్రంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ప్రతి గ్రామంలో ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లను మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. డిల్లీలో కాంగ్రెస్ పార్టీకి మూడవసారి గుండు సున్న మిగిలిందని, తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో గాడిద గుడ్డు మాత్రమే మిగులుతుందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు, నాయకులు సిద్దంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనీయర్ నాయకులు జిట్ట రాజేందర్‌రెడ్డి, కొంతం జంగారెడ్డి, నల్లబోలు నర్సింహారెడ్డి, మంద పాండు, అంబటి యాదగిరి, ఎగ్గిడి సత్తయ్య, బక్క మల్లేష్, రవీందర్ గౌడ్, సురసాని భూమిరెడ్డి, చిలుకల రఘునందన్,తేరేటి రవి, మెరుగు మహేందర్, మామిళ్ల ప్రవీణ్,సామల దయాకర్‌రెడ్డి,శ్రీశైలం నాయక్, పిట్టల భాస్కర్, డిల్లీ అనిల్, భూత్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, బాల్‌రాజ్, అంజనేయులు, నర్సింహ, నవీన్, నరేందర్‌ముదిరాజ్, అంబటి కృష్ణ, చంద్రయ్య, శ్రీనివాస్ గౌడ్, మహేష్, రాజు నాయక్,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మొల్లమాంబను ఆదర్శంగా తీసుకుని మహిళలు సమాజంలో రాణించాలి

▶▶ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షులు ఎస్.జయంతి రావు ▶▶ తాండూరులో తొలి తెలుగు కవయిత్రి మొల్ల విగ్రహాన్ని ఆవిష్కరించిన కుమ్మర సంఘం ప్రతినిధులు





తాండూర్ రూరల్,మేజర్న్యూస్( ఫిబ్రవరి 08):తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబను ఆదర్శంగా తీసుకుని మహిళలు సమాజంలో రాణించాలని రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షుడు ఎన్.జయంతి రావు తెలిపారు.శనివారం ఆయన వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అంతారం గ్రామంలోని రైతు వేదిక సమీపంలో తాండూరు కుమ్మరి సంఘం ప్రతినిధులు ఏర్పాటు చేసిన కవయిత్రి మొల్ల విగ్రహాన్ని కుమ్మరి సంఘం ప్రతినిధులు,నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....తెలుగువారికి చదవడానికి వీలులేని రామాయణాన్ని సరళమైన భాషలో రచించిన కవయిత్రి మొల్ల అని, రామాయణాన్ని కేవలం ఐదు రోజుల్లో రచించడం ఆమె విజ్ఞానానికి నిదర్శనమన్నారు.ఆరు కాండాలు, 871 పద్యాలతో కూడిన రామాయణాన్ని కేవలం ఐదు రోజుల్లో రచించడం ఆమె విజ్ఞానానికి నిదర్శనమన్నారు. రామాయణం అందరికీ ఆదర్శం, ఆచరణీయమని అన్నారు. కవయిత్రి మొల్ల సమాజ శ్రేయస్సు కోసం ఎంతో పాటుపడ్డారని తెలిపారు.2017లోనే కేంద్ర ప్రభుత్వం పోస్టల్ స్టాంప్ ఆవిష్కరించి మొల్ల మాంబను గౌరవించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా మొల్ల జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.తాండూరులో మొల్ల విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యావాదలు తెలుపుతున్నట్లు తాండూరు కుమ్మరి సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్,బీసీ సమాజ్ పౌండర్ సూర్యరావు, మాజీ సర్పంచ్ రాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేస్త్రీ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శాంతప్ప, మల్కాజ్గిరి దయానంద్, నిమ్మలూరి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, రాజాలింగం, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మారుతి, నారాయణ,తాండూరు నియోజకవర్గ అధ్యక్షుడు కుమ్మరి పాండు,ప్రధాన కార్యదర్శి కుమ్మరి అనంతయ్య, సభ్యులు లక్ష్మణ్, బలప్ప విఠల్, విశ్వనాద్, వెంకట్, దస్తప్ప, నరేష్, వివిధ జిల్లాల నుండి వచ్చిన కుమ్మరి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ రహదారి అధ్వాన్నం....

★ప్రజలు, డబుల్ బెడ్రూం కాలనీ వాసుల ఆవేదన






కీసర,మేజర్ న్యూస్( ఫిబ్రవరి, 08):కీసర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లే రహదారి గుంతల మయంగా మారి, ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోంది. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుండటంతో, ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటివరకు రోడ్డు పునర్నిర్మాణం చేపట్టలేదు.ఇక రాత్రివేళ భద్రతా సమస్యలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధి దీపాల లేమి, పర్యవేక్షణ సదుపాయాల లోపం వల్ల ప్రజలు అసురక్షితంగా అనుభవిస్తున్నారు.ఇదే ప్రాంతంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల కాలనీలో నివసించే వాసులు రోడ్డు మరమ్మతులతో పాటు భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

★ప్రభుత్వానికి ప్రజల విజ్ఞప్తి:

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ద్వారా భారీ ఆదాయం సమకూర్చుకుంటున్న ప్రభుత్వం, అక్కడికి వెళ్లే రహదారిని నిర్లక్ష్యం చేయడం శోచనీయమని ప్రజలు విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రహదారి పునర్నిర్మాణం చేపట్టాలని, భద్రతా ఏర్పాట్లు మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఇండస్ట్రియల్ కారిడార్కు అధికారుల భూ సర్వే

## హకీంపేట్లో పోలీసు పహారాలో అధికారుల సర్వే





కొడంగల్, ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని హకీంపేట్, పోలెపల్లి, లగచర్ల, రోటిబండ, ఆర్బీ తండాల పరిధిలో ఇండస్ట్రియల్ కారిడార్ కోసం 1177 ఎకరాల 35 గుంటల భూ సేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఆయా గ్రామాల పరిధిలో 532 ఎకరాల 81 గుంటలు అసైన్డ్, 643 ఎకరాల 34 గుంటలు పట్టా భూములను సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆయా గ్రామాల పరిధిలో 632 ఎకరాల 81 గుంటలు అసైన్డ్ భూముల్లో అధికారులు సర్వే నిర్వహించి రైతుల నుంచి సేకరించారు. శనివారం హకీంపేట్ శివారులో 246 సర్వే నెంబరు మినహా 237, 238, 239, 240, 241, 242, 243, 244, 245, 246, 247, 248, 249, 250, 251 సర్వే నెంబర్లలో 114 మంది పట్టాదారులకు సంబంధించిన 146 ఎకరాల 34 గుంటల భూములను సర్వే నిర్వహించారు. రెవెన్యూ, పోలీసులు నాలుగు బృందాలుగా రైతుల పొలాల దగ్గరికి వెళ్లగా హద్దులను చూపించేందుకు రైతులు రాలేదు. అధికారులు ఆయా సర్వే నెంబర్ల దగ్గర హద్దులను గుర్తించి భూ సర్వే నిర్వహించారు. అంగీకారం తెలిపిన 18 మంది పట్టాదారులకు సంబంధించిన 13 ఎకరాల 18 గుంటల భూముల్లో రైతులు హద్దులను అధికారులకు చూపించారు. 146 ఎకరాల 34 గుంటల భూ సర్వే ప్రశాంతంగా పూర్తి చేసినట్లు దుద్యాల తహసీల్దార్ కిషన్నాయక్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సీఐ శ్రీధర్రెడ్డి, దుద్యాల ఎస్సై యాదగిరి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. భూ సర్వేలో డిప్యూటీ తహసీల్దార్ వీరేశ్బాబు, ఆర్ఐలు నవీన్, రవీందర్చారి, మహేశ తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్లలో భాజపా శ్రేణుల సంబరాలు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08)ఃఢిల్లీ ఎన్నికల్లో భాజపా మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవడంతో కుల్కచర్ల మండల కేంద్రంలోని భాజపా నాయకులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక చౌరస్తాలో టపాసులు కాల్చి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ఆప్ అవినీతి ప్రభుత్వానికి డిల్లీ ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. దేశ రాజధాని ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై మరోసారి విశ్వాసాన్ని వ్యక్తం చేశారన్నారు. ఈ విజయంతో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదని.. భాజాపాకు ఏ పార్టీ కూడా సాటిరాదని వివరించారు. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్, దిశా అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకీ రామ్, బిజెపి మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సౌమ్య వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మాజీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర లింగం, మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ హనుమంతు, మాజీ మండల అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, మండల ప్రధాన కార్యదర్శి పాశం నర్సింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బోయిని భీమయ్య, మాజీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సందనీ బిచ్చయ్య, గుండుమల్ల రాజేశ్వర్, ఏదుల సంతోష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు శ్రీశైలం, కాటన్ పల్లి మహిపాల్, పెరమళ్ళ వెంకటేష్, కొండ ఆంజనేయులు, పండు నాయక్, యువ నాయకులు చలివేంద్ర మహేష్, మహేష్ నాయక్, ప్రశాంత్, నరేష్, గాదె మల్లేష్, రాంనగర్ నరేష్, వెంకటయ్య, పుట్టపాడు మల్లేష్, రాంనగర్ ఆంజనేయులు, ధర్మ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా సహకార సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

## మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్యాదవ్



ఘట్కేసర్ రైతు సేవా సహకార సంఘం కార్యాలయ ఆవరణలో నిర్మించిన వాణిజ్య భవనంను ప్రారంభించిన వజ్రేష్ యాదవ్

ఘట్కేసర్, మేజర్న్యూస్(ఫిబ్రవరి, 08): రైతు సేవా సహకార సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్యాదవ్ అన్నారు. ఘట్కేసర్లోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయ ఆవరణలో నిర్మించిన వాణిజ్య భవనంను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాజీ ఎమ్మెల్యే సుధీర్రెడ్డి, సంఘం చైర్మన్ రాంరెడ్డి, డైరక్టర్లు, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందని, అందులో భాగంగా సహకార సంఘాలను అన్ని విధాల బలోపేతం చేస్తుందన్నారు. రైతుల అభ్యున్నతికి పాలకవర్గం మరింత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి, డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, జిల్లాల పోచిరెడ్డి, బీరెడ్డి స్రవంతి, వి.మహేందర్నాయక్, చందుపట్ల ధర్మారెడ్డి, కె.ఉదయ్కుమార్రెడ్డి, గ్యార వెంకటేష్, జడిగె రమేష్, గోపు బాలరాజు, వి.లక్ష్మమ్మ, ఇటికల రామకృష్ణరెడ్డి, మేనేజింగ్ డైరక్టర్ రాహుల్రాజ్, మేడ్చల్ కాంగ్రెస్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్, నాయకులు కొంతం అంజిరెడ్డి, కాలేరు రామోజి, రైతులు పాల్గొన్నారు.

# నేడు జనగాం అనంత బృందావనంలో...శివ పార్వతుల కళ్యాణం




పెద్దేముల్ , మేజర్న్యూస్(ఫిబ్రవరి 08):పెద్దేముల్ మండల జనగాం శ్రీ అనంత బృందావన ఆశ్రమంలో నేడు (అదివారం) జాతరతో పాటు శివ పార్వతుల కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ఆలయ భక్తులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 8న రాత్రి సాయంత్రం 6గంటలకు ధీపారాదన, 9.00 గంటలకు భజన కార్యక్రమం. 9 తేది నాడు శివపార్వతుల కళ్యాణం నిర్వహించటం జరుగు తుందన్నారు. పెద్దేముల్ మండల జనగాం భక్తులతో పాటు బంట్వారం, వికారాబాద్, ధారూర్, కోటపల్లి, తాండూరు మండల భక్తులు పెద్ద ఎత్తున హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ముదావత్ గోవింద్ నియామకం

▶▶ కాంగ్రెస్ పార్టీ బలోపేతనానికి అన్ని విధాల కృషి చేస్తా.. : ▶▶ టి ఎఫ్ డి ఐ సి చైర్మన్, రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్లా



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 08): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా ముదావత్ గోవింద్ కు నియాయమక పత్రం అందజేస్తున్న రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, మహిళ డీసీసీ ప్రధాన కార్యదర్శి హర్షలత. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ కు చెందిన ముదావత్ గోవింద్ ను నియామిస్తూ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేసి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదావత్ గోవింద్ మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అములు చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి- సంక్షేమమే అజెండా పనిచేస్తుందని అన్నారు. తనపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియామకాన్ని సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి తమలపాకుల హర్షలత ఇతర నాయకులకు మనస్ఫూర్తిగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు డీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియామకానికి సహకరించిన తమలపాకుల హర్షలతకు ముదావత్ గోవింద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కటేదాన్ బీజేపీ పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు

రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )27 సంవత్సరాల తర్వాత భారతీయ జనతా పార్టీ అధికార ఆమ్ ఆద్మీ పార్టీని చిత్తుగా ఓడించి భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ సంబురాల్లో రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, బాణ సంచ కల్చుతూ, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ పీఠాన్ని దక్కించుకున్న బీజేపీ పార్టీ, భారతీయ జనతా పార్టీ అఖండ విజయం కోసం శ్రమించిన, కార్యకర్తలకు, నాయకులకు శుభాకంక్షలు తెలియజేయడం జరిగింది. భవిష్యత్తు లో కూడా తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం లోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జోగి రవి, సంతు గౌడ్, బబ్లూ చిన్న శ్రీకాంత్ రెడ్డి పాండు యాదవ్ లక్ష్మీ నవారు మురళీధర్ రెడ్డి బొమ్మరాజు నరసింహ భూపతి రెడ్డి శంకర్ గోవర్ధన్ రెడ్డి అంజమ్మ, జయంతి, పూజ నందిని పోపట్ షకీల్ రామ రావు శేఖర్ నందు, చింటూ మజార్ సురేష్ మొహమ్మద్ షకీల్ సచిన్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# గరిగుట్ట జాతరకు ఆహ్వానం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08):జల్ పల్లి మున్సిపాలిటీలో వెలసిన అతి ప్రాచీనమైన గరిగుట్ట పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించాలని జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని కోరారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ జాతరలో తప్పకుండా పాల్గొని, అమ్మవారికి పూజలు నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, చింత కింది నవీన్ గౌడ్, నవాజ్, బాబు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశానికి మోడీయే శ్రీరామరక్ష

**-ఢిల్లీలో బీజేపీ గెలుపుతో చేవెళ్లలో సంబరాలు**



చేవెళ్ల, మేజర్న్యూస్(ఫిబ్రవరి 8)ః దేశానికి మోడీయే శ్రీరామరక్ష అని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. ఢిల్లీలో 48సీట్లు బీజేపీ సాధించడంతో చేవెళ్లలో శనివారం బీజేపీ నాయకులు బణసంచాలు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్రమోడీ దేశానికి చేస్తున్న సేవలను ఢిల్లీ ప్రజలు గుర్తించి బీజేపీకి అధికారం ఇచ్చారని తెలిపారు. రైతులకు, పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు మోడీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమాభివృద్ధి ఫలాలు అందిస్తుందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఢిల్లీలో ప్రచారం చేసిన అక్కడి ప్రజలు నమ్మలేరన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ రోజురోజుకు పతనమవుతుందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మిట్ట వెంకట్రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి జి.వెంకట్రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, కృష్ణాగౌడ్, బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్రెడ్డి, మండల కన్వీనర్ పత్తి సత్యనారాయణ, సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, శర్వలింగం, ఆడేట్ల శ్రీనివాస్, విఠల్రెడ్డి, ఆంజనేయులుగౌడ్, సామ కృష్ణారెడ్డి, రవీందర్, పెద్దోళ్ల దయాకర్, మహేందర్రెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్రెడ్డి, చంద్రశేఖర్రెడ్డి తదితరులు ఉన్నారు.

# కొల్కులపల్లి ఎంపిపిఎస్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మాడ్గుల, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 08):మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు అన్నెపాక రామలింగం ఆధ్వర్యంలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాలకు చెందిన చిన్నారి బాలబాలికలు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధనగావించిన తీరు అందరిని ఆకట్టుకుంది. స్వపరిపాలనలో భాగంగా జిల్లా కలెక్టర్గా మోక్షజ్ఞ, జిల్లా విద్యాధికారిగా పూజిత, మండల విద్యాధికారిగా రక్షిత, ప్రధానోపాధ్యాయురాలిగా అర్చన, పి.ఈ.టిలుగా రామ్చరణ్, మణికంఠలతో పాటు మరో 20మంది విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యాబోధనగావించారు. సాయంత్రం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా విద్యాబోధనలో ప్రతిభచూపిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నెపాక రామలింగం బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శివకుమార్, కవిత, శ్రీను, భూపతి, చంద్రకళ, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల

# దరఖాస్తుల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

**బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్ ఆరోపణ**



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08) : మీ సేవా దరఖాస్తుల పేరుతో కాంగ్రెస్ కొత్త డ్రామాలు చేస్తోందని.. బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని పదే పదే చెప్పిన కాంగ్రెస్ పార్టీ , ఇప్పుడు దరఖాస్తుల పేరుతో దగా చేస్తోందని మండిపడ్డారు. దరఖాస్తుల పేరిట ఇంకెన్ని సార్లు ప్రజలను మోసం చేస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్నారు. కులగణనలో వివరాలు తీసుకున్నారు, గ్రామసభల పేరిట డ్రామా చేశారని అన్నారు. ఇప్పుడు మళ్లీ మీ సేవలో దరఖాస్తులు చేసుకోవాలని అంటున్నారు. పథకాల పేరిట ఇన్నాళ్లు చేసిన హడావుడి స్థానిక సంస్థల ఎన్నికల కోసం చేసిన గారడీ అని విమర్శించారు. దరఖాస్తుల పేరిట కాలం వెళ్లదీయడం మానేసి, పేద ప్రజలకు సంక్షేమ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బహదూర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య, మాజీ ఎంపీపీ నర్మద, మంకు ఇందిర, నాయకులు పుల్లారెడ్డి, రఘుపతి, వెంకటేష్, రవి, శేఖర్, బద్రినాథ్ గుప్త, జంగారెడ్డి, కిషన్ రెడ్డి, ఎండీ జానీ పాష, చిందం జంగయ్య, విజయ్, యాదయ్య, మహేందర్, ప్రకాశ్ రెడ్డి, ప్రవీణ్ నాయక్, ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 12న ఇర్విన్లో మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

**- కాంగ్రెస్ ఇర్విన్ గ్రామకమిటి అధ్యక్షులు పాలకూర్ల శ్రీనివాస్గౌడ్**



మాడ్గుల, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 08): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో ఈనెల 12న రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి దనసరి సీతక్క పర్యటనను కాంగ్రెస్ శ్రేణులంతా విజయవతం చేయాలని కాంగ్రెస్ ఇర్విన్ గ్రామకమిటి అధ్యక్షులు పాలకూర్ల శ్రీనివాస్గౌడ్ కోరారు. ఈ సందర్భంగా నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, పార్టీ సీనియర్లతో కలిసి ఇర్విన్ గ్రామపంచాయతిలో 3కోట్ల 35లక్షల రూపాయలతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క శంఖుస్థాపనగావిస్తారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా డిఎమ్ఎఫ్ నిధులు 15లక్షల రూపాయలతో చేపట్టే అండర్గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, సిఆర్ఆర్ నిధులు 20లక్షలతో చేపట్టే సిసిరోడ్ల నిర్మాణానికి, అదేవిధంగా 3కోట్ల రూపాయలతో ఇర్విన్ నుండి కుర్మేడ్ శివారు వరకు చేపట్టే బిటిరోడ్డు మరమ్మత్తు పనులకు మంత్రి చేతులమీదుగా శంఖుస్థాపనగావిస్తారని శ్రీనివాస్గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇర్విన్ గ్రామపంచాయతి ప్రజలు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులంతా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రధమ వార్షికోత్సహాలు

**★ప్రత్యేక పూజ నిర్వహించిన అందెల శ్రీరాములు**



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 08): బాలాపూర్ లోని సామల పాప రెడ్డి గార్డెన్ లో శ్రీ శ్రీ అభంజయ స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామం సామల పాపిరెడ్డి గార్డెన్స్లోనున్న శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు సామల రంగారెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు శ్రీరాములు నీ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ.... శ్రీ అభయాంజనేయ స్వామి వారిని కొలవడం ద్వారా ఆపదలు తొలగడంతో పాటు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంత సంపత్ రెడ్డి, గుండె గణేష్ బాబు, క్యారగారి అరవింద్, పన్నాల స్వీకృత్ రెడ్డి, గడ్డం మధుతేజ సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

- బెన్నూర్ గ్రామంలో రూ. 8 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు
- కాంగ్రెస్ యువ నాయకులు రాఘవేందర్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08)ః మండలం పరిధిలోని బెన్నూర్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ నిధులతో 8 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు,కాంగ్రెస్ యువ నాయకులు రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి పథంలో ప్రయాణిస్తాయని గ్రామాలలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. బెన్నూరు గ్రామాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులతో కలిసి ఆదర్శవంతంగా నిర్మిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య, చంద్రరెడ్డి, సాయిలు, గోవిందు, వడ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పీఠంపై బీజేపీ జేండా రెపరెపలు

**బీజేపీ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవ రెడ్డి**



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08)ః వికారాబాద్ 26 సంవత్సరాల తరువాత ఢిల్లీ పీఠంపై బీజేపీ జెండా ఎగరవేయాడం సంతోషంగా ఉందని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందడంతో అన్ని రాష్ట్రాల ప్రజలు బీజేపీకి పట్టం కడుతున్నారని బీజేపీ వికారాబాద్ జిల్లా అధక్షులు కోకట్ మాధవ రెడ్డి, బీజేపీ వికారాబాద్ నియోజక వర్గ కో ఆర్డినేటర్ వడ్ల నందు అన్నారు. ఢిల్లీలో జరిగిన శాసన సభ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్ టీఆర్ చౌరస్తా వద్ద బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డిల్లీ పీఠం 26 సంవత్సరాల తరువాత బీజేపీ గెలుపొందడం సంతోషంగా ఉందని తెలిపారు.దేశ రాజధానిలో విజయం సాధించడంతో జాతీయ భావాలు కలిగిన వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ అగ్ర రాజ్యంగా వెలుగొందుతుందని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఒక్కొక్కటిగా బీజేపీ ఖాతాలో పడ్డాయన్నారు. దేశంలోని అట్టడుగు ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్ధేశ్యంతో సబ్ కా సత్ సబ్‌కా వికాస్ అనే నినాదంతో ముందుకు సాగుతుందని వివరించారు. అన్ని మతాల ప్రజలు బీజేపీకి అండగా ఉండటంతో బీజేపీకి మంచి ఆదరణ పొందుతుందన్నారు. డిల్లీలో గెలుపొందిన అభ్యర్థులకు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధారుర్ బీజెపీ మండల అధ్యక్షులు రాజు నాయక్,బీజేపీ నాయకులు చరణ్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## శివరాజ్ హరి హర దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

★ అభినందనలు తెలిపిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, ఎస్ హరివర్ధన్ రెడ్డి



షామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08)ః మేడ్చల్ నియోజకవర్గంలోని ముడచింతలపల్లి గ్రామంలో శ్రీ శివరాజ్ హరి హర దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్,డిసిసి అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి లు హాజరై, కొత్త కమిటీ సభ్యులను అభినందిస్తూ, ఆలయ అభివృద్ధికి అంకితభావంతో సేవ చేయాలని సూచించారు. ఈ వేడుకలో చైర్మన్ వంగా శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వంగా భూపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు జెరిపోతుల నర్సింలు, రాంపల్లి మహేశ్వరి, మేడిపల్లి బాలరాజు పాల్గొన్నారు.

### డీల్లిలో బీజేపీ గెలవుతో ....

## పెద్దేముల్‌లో బీజేపీ నాయకుల విజయోత్సవాలు



పెద్దేముల్, మేజర్‌న్యూస్(పిబ్రవరి 08):27 ఏళ్ల సుధీర్ఘ కాలం తరువాత డీల్లి పీఠం పై మరో సారి భారతీయ జనతా పార్టీ( బీజేపీ) జెండా ఎగురవేయడం, డీల్లిలో ఘన విజయం సాధించడంతో శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు మరీష్‌గౌడ్ గారి అధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచాలు కాల్చీ ఒకరి కోకరు మిఠాయిలు తినుపించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో సుస్థిర పాలన కొనసాగిస్తున్నందున ప్రజలు ఎక్కడికి వెళ్లిన బీజేపీ పట్టం కడుతున్నారని , రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలల్లో కాంగ్రెస్‌ప్రభుత్వానికి దీట్టైన సమాదానం బీజేపీ మాత్రమే ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదయ్యగౌడ్,వెంకటరాంరెడ్డి, కృష్ణ,రాజు, రవి,ఆశోక్, మహబుబ్, వేణుతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## అంతక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన బొంపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08)ః దోమ మండల పరిధిలో ని బొంపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రామలు. శనివారం అనారోగ్యంతో బాదపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాని తెలుసుకున్న బొంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.. వారి కుటుంబానికి ప్రగడా సానుభూతి తెలిపి కుటంబానికి అండగా ఉంటామని తెలియజేశారు.. ఈ సందర్భంగా వారు అంత్యక్రియల కు 5000 రూ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు నర్సింహ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేష్, మాజీ ఎంపీటీసీ వెంకట్ కార్యకర్తలు బాల్‌జు, చంద్రశేఖర్, రాములు, బషీర్,రమేష్ మహేష్, ఇంతయాజ్, కృష్ణ, నర్సింలు, మల్లయ్య, కుమ్మరి జంగయ్య,కుమ్మరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో సంబరాలు చేసుకున్న బీజేపీ పార్టీ నేతలు

**బీజేపీ నేత రమేష్ ఆధ్వర్యంలో జోరుగా సంబరాలు**



తాండూర్ మేజర్ న్యుస్ (ఫిబ్రవరి 08)ః దేశ రాజధాని ఐన ఢిల్లీ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపొంది సీఎం పీఠాన్ని కైవసం చేసుకోవడం తో తండూరు పట్టణంలో శనివారం నాడు బీజేపీ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులైన ఉప్పరి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ధూమ్ ధాం గా సంబరాలు చేసుకొని స్వీట్లు పంచుకున్నారు. .పట్టణంలోని ఇందిరా చౌక్ కు బీజేపీ పార్టీ శ్రేణులు చేరుకొని టపాకాయలు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా బీజేపీ గాలి వీస్తుందని,కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ప్రభుత్వం ముఖ్యంగా ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. మునుముందు కూడా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జీరో గా మిగిలిపోయిందని,హమ్ ఆద్మీ పార్టీ కొన్ని సీట్లకే పరిమితం అయ్యిందని,మెజారిటీ ప్రజలు బీజేపీ కే ఓట్లు వేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నేతలు:గాజుల శాంతు కుమార్, నగరం మల్లేశం, బాలప్ప, కృష్ణ ముదిరాజ్, వైద్య లింగం, సురేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఢిల్లీలో బిజెపి గెలుపుతో వికారాబాద్‌లో

## బిజెపి నాయకుల విజయోత్సవ సంబరాలు

**వడ్ల నందు ఆధ్వర్యంలో సంబరాలు**



వికారాబాద్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 08)ః27 ఏళ్ళ సుదీర్ఘకాలం తర్వాత ఢిల్లీ పీఠంపై మరోసారి బిజెపి జెండా ఎగురవేయడంతో శనివారం వికారాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో బీజేపీ నాయకులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఢిల్లీ స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని గల్లి నుంచి ఢిల్లీ దాకా బిజెపి విజయ డంఖా మోగిస్తామని నియోజకవర్గ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ మెంబెర్ వడ్ల నందు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మాధవ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ మెంబెర్ వడ్ల నందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, విజయ భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ నరోత్తం రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ యాస్కి శిరీష, ధారూర్ మండల అధ్యక్షులు రాజు నాయక్, విజయం జిల్లా అధ్యక్షులు చరణ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లు శ్రీకాంత్ రెడ్డి, శరణ్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు చరణ్ రెడ్డి, రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సాగుతున్న విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం





కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08)ఃకుల్కచర్ల మండల కేంద్రంలోని ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు మొదటి రోజు వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి గౌరీ పూజ, అఖండ దీపారాధన, యాగశాల ప్రవేశ అనంతరం విగ్రహాలకు జలాదివాస అభిషేకం నిర్వహించి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఊరేగింపులో గ్రామస్తులు, గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు తాండూరు మండలంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పర్యటన



తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 08):నేడు తాండూరు మండల పరిధిలోని చెంగోల్ గ్రామంలో వెలిసిన శివ పార్వత్తుల కళ్యాణోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొంటారు. అనంతరం జినుగుర్తి గ్రామ పరిధిలో వెలిసిన ఏకలవ్య పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమాలకు తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే.నాగప్ప పేర్కొన్నారు.

## ఈర్లపల్లిలో లక్ష బిల్వార్చన ద్వాదశ జ్యోతిర్లింగ మహాశివ పూజ

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08)ః మండలం లోని ఈర్లపల్లి గ్రామం సోమవారం శ్రీశ్రీశ్రీ విజయేశ్వర దేవాలయం దగ్గర లక్ష బిల్వార్చన మరియు జ్యోతిర్లింగా మహా శివాపూజ ఉదయం 9.30నిముషాలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త గౌడంపల్లి విజయ్ కుమార్ తెలిపారు. కావున శివ స్వాములు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని లక్ష బిల్వార్చన ద్వాదశ జ్యోతిర్లింగ మహా పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నార్సింగిలో సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలను

# ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ నారాయణరెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08) : రంగారెడ్డి జిల్లా పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు చొరవ చూపడం జరుగుతుందని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కోసం స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని, ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా ఆహర పదార్థాలను సిద్ధం చేయాలని, ఆహర పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డైనింగ్ హాల్, క్లాస్ రూంలు, పరిసరాలు, స్టోర్ రూంలో నిలువ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయలు, ఇతర సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. ప్రతి సబ్జెక్టుపై ఎలాంటి సందేహాలు ఉన్నా సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున సిలబస్ పూర్తి చేసి పునఃశ్చరణ తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పదవ తరగతిలో నూటికి నూరు శాతం విద్యార్థులందరూ అత్యుత్తమ గ్రేడ్లతో ఉత్తీర్ణత సాధించేలా నాణ్యమైన బోధన అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివరాజ హరి హర దేవాలయ చైర్మన్‌గా వంగా శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం

- ముఖ్య అతిథులుగా తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి
- ప్రభంజనంగా ప్రమాణ స్వీకారోత్సవం

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08)ః మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మూడు చింతలపల్లి మండల కేంద్రంలోని శ్రీ శివరాజ హరి హర దేవాలయ నూతన చైర్మన్, ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ముఖ్య అతిథులు, గ్రామస్తుల సమక్షంలో వైభవంగా జరిగింది. చైర్మన్‌గా వంగా శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులుగా జెర్రిపోతుల నర్సింలు, రాంపల్లి మహేశ్వరి, మేడిపల్లి బాలరాజు, ఆలయ అర్చకులు తీగుళ్ల సంతోష్ శర్మ లను దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి కృషి చైర్మన్ వంగా శ్రీనివాస్ రెడ్డిః ఈ సందర్భంగా చైర్మన్ వంగా శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో దేవస్థానం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వెల్లడించారు. ప్రత్యేకంగా హాజరైన ప్రముఖులుఃఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, తహసీల్దార్ వెంకట నరసింహారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నాగజ్యోతి, ఎంపీఓ మంగతాయారు, గుండ్ల పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, తూము కుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,



మాజీ సర్పంచ్ జాం రవి, మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ వంగా వెంకటరమణ రెడ్డి, నాయకులు గోనె మహేందర్ రెడ్డి, బండి జగన్నాథం, వలందాస్ మురళి గౌడ్, వంగా లక్ష్మారెడ్డి, నేమురి విష్ణు గౌడ్, దోసకాయల వెంకటేష్, తుంకి రమేష్, ఏ. మురళి గౌడ్, రాజేంద్ర ప్రసాద్ గౌడ్, బస్వ రెడ్డి, వంగ భూపాల్ రెడ్డి, తుమ్ వేణు గోపాల్, చెక్కల నర్సింహా, దేశం సురేష్ గౌడ్, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు హాజరయ్యారు. ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ నిరంతరం కృషి చేస్తుందంటూ హాజరైన ప్రముఖులు అభిప్రాయపడ్డారు.

# తాండూరు పట్టణంలో కరడు గట్టిన దొంగలు పడ్డారు



- రెండు ఇళ్లల్లో చోరీలు చేశారు
- ఒక్క ఇంట్లో 40తులాలు, మరో ఇంట్లో 17తులాల గోల్డ్, 5లక్షలు చోరీ
- తాండూరులొ తీవ్ర కల కలం రేపుతున్న చోరీలు
- తాండూరులొ దొంగ తనాలకు అంతు లేదు
- పోలీస్‌ల నిఘా లోపం.. భారీ తెగిస్తున్న దొంగలు
- ఉన్నతా ధికారుల పర్యవేక్షణ కరువు

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 08)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో శనివారం నాడు జరిగిన భారీ దొంగతనలతో తీవ్ర కల కలం రేగుతుంది. రెండు ఇళ్లల్లో భారీగా జరిగిన చోరీలతో బాధిత కుటుంబాలు లబో దిబో అంటుండగా అందరిలో ఆందోళన కలిగిస్తుంది. తాండూరు పట్టణంలోని సాయిపూర్ కు చెందిన పట్లోళ్ల వెంకటేష్ ఆయన సతీమణి సరళ ఈ నెల 6వ తేదీన తమ ఇంటికి తాళంవేసి బంధువు ల పెండ్లి కోసం దారుర్ మండలం నాగషన్ పల్లీ గ్రామానికి వెళ్లారు శుభ కార్యక్రమం ముగించుకొని కొని శనివారం నాడు తమ ఇంటికి చేరుకున్నారు ఇంటికి రాగానే ఇంటి తాళం విరగో ట్టి ఉండడం ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలు విరిగి ఉండడం కనిపించింది. దింతో ఇంట్లో ఉన్న నాలుబై తులాల బంగారం చోరికి గురైనట్లు గుర్తించి పోలీస్ లకు సమాచారం ఇచ్చారు సమాచారం అందుకున్న తాండూరు డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డి, టౌన్ సీఐ సంతోష్ కుమార్, ఎస్ ఐ రమేష్ లు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన తీవ్ర కల కలం లోనే ఉండగా మరో చోట చోరీ జరిగింది అని సమాచారం బయటకు వచ్చింది పాత తాండూరు ప్రాంతం నుండి మహబూబ్ నగర్ రోడ్ వైపు వెళ్లే ప్రాంతంలొ నివాసం ఉండే ప్రజా తంత్ర విలేకరి బస్వారాజ్ ఇంట్లో భారీ చోరీ జరిగింది. తమ ఇంట్లో 17తులాలబంగారం ఐదున్న ర లక్షలరూపాయలు చోరీ జరిగింది అని బాధితుడు పిర్యాదు చేసాడు. బస్వరాజ్ వార్త వివరాల కోసం సాయిపూర్‌లొ జరిగిన జరిగిన సంఘటన దగ్గరకు రాగ ఆయన భార్య అంగన్వాడీ టీచర్ కావడంతో డ్యూటీ కి వెళ్ళింది. ఇంట్లో ఎవరు లేనిది చూసి దొంగలు దోచేసారు. తాండూరు లొ రెండు చోట్ల భారీ చోరీలు జరగడంతో ఎక్కడ చూసిన రచ్చ రచ్చ చర్చ జరుగుతుంది. ఈ సందర్భంగా డిఎస్‌పి బాల కృష్ణ



రెడ్డి మాట్లాడుతూ... పోలీస్ క్లూ టీమ్స్ ను రంగంలో దింపి నట్లు పేర్కొన్నారు. దొంగలను పట్టుకోవడానికి అన్నీ చర్యలు చేపట్టినట్లు చెప్పారు వారిని త్వరగా పట్టుకుంటాం అని అన్నారు ఇదిలా ఉండగా తాండూరు టౌన్‌తో పాటు పరిసర ప్రాంతంలో తరచుగా దొంగతనాలు జరుగుతున్నాయిఅని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలా చోట్ల నిఘా నేత్రలు పనిచేయక పోవడం, పోలీస్‌ల నిఘా కొరవడ డం, పోలీస్ ఉన్న తా ధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడం, అమావాస్య కు, పౌర్ణమి కి, అప్పుడప్పుడు వస్తూ రొటీన్‌గా పోలీస్ స్టేషన్స్ తనిఖీ లు చేస్తూ వెళుతున్నారే తప్ప చోరీలపై అక్రమ వ్యాపారాలపై, అక్రమ వసూళ్ల పై దృష్టిపెట్టడం లేదని.. పెట్టిన. మ్యా మ్యా లు... తదితర వాటితో కళ్ళేం పడడం లేదని విమర్శలు వస్తున్నాయి ఇప్పటికైనా కట్టు దిట్టమైన చర్యలకు పూ ను కోవాలి అని పలువురు కోరుతున్నారు.

## మాడ్గుల మండలానికి ఈనెల 12న మంత్రి సీతక్క రాక

- అందుగుల, ఇర్విన్, మాడ్గుల, కొల్కులపల్లిలో ఈనెల 10న నిర్వహించాల్సిన వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు 12కు వాయిదా
- మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు హాజరయ్యే కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులంతా విజయవంతం చేయాలి
- మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08): మాడ్గుల మండలానికి ఈనెల 12న రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖమంత్రి దనసరి అనసూయ(సీతక్క), నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు రానున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డితెలిపారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, వివిధశాఖల అధికారులతో కలిసి ఈనెల 10న మంత్రి పర్యటన ఎమ్మెల్సీ నామినేషన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈనెల 12వ తేదికి వాయిదా వేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఈనెల 12న ఉదయం 9-30 గంటల నుండి అందుగుల, ఇర్విన్, మాడ్గుల, కొల్కులపల్లిలో 16కోట్ల 10లక్షల రూపాయలతో చేపట్టే, పూర్తిచేసిన వివిధ అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క చేతులమీదుగా శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి కోరారు.

# చెరువుల కబ్జాను కూల్చివేత



మహేశ్వరం, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 8): తుక్కుగూడ మున్సిపాలిటీలోని సూరం చెరువు కబ్జాను హైడ్రాఅధికారులు శనివారం ఉదయం కూల్చివేశారు. అధికారులు మాట్లాడుతూ.. చెరువులను కుంటలను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# తూముకుంటలో బీఆర్ఎస్ యువ నాయకుడికి నివాళులు

### కుటుంబాన్ని పరామర్శించిన మల్లా రెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08)ః తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోని బాబా గూడ గ్రామానికి చెందిన బీఆరెస్ పార్టీ యువజన నాయకుడు బండి వంశీ గౌడ్ దశదిన కర్మ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి శనివారం పాల్గొన్నారు. మల్లా రెడ్డి బండి వంశీ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ నాయకులు వంగా వెంకట్ రెడ్డి, బండి వంశీ గౌడ్ కుటుంబ సభ్యులు, ఇతర అనుచరులు పాల్గొన్నారు.

# ఈ విజయం ప్రజల విశ్వాసానికి నిదర్శనం..

★మాజీ మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రా రెడ్డి

★ నాగారం మున్సిపాలిటీలో బీజేపీ విజయోత్సవ ర్యాలీ

★ కార్యకర్తల్లో ఉత్సాహం




కీసర,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,08):నాగారం మున్సిపాలిటీ పరిధిలో రాంపల్లి చౌరస్తాలో బీజేపీ ఢిల్లీలో ఘనవిజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు భారీగా పాల్గొని, పటాకులు పేల్చి, మిఠాయిలు పంచుకుని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగారం మున్సిపల్ మాజీ ఛైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు నాగరాజు, వేణు, ఇతర సీనియర్ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఛైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ....,

ఈ విజయం బీజేపీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనం. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. బీజేపీ ప్రభుత్వ విధానాలు ప్రజల మనసు గెలుచుకున్నాయి. రాష్ట్రంలో కూడా త్వరలోనే పార్టీ బలపడుతుందని ఆశిస్తున్నాం. బీజేపీ శ్రేణులు మరింత కృషి చేసి, పార్టీని బలోపేతం చేయాలని కోరుతున్నానని తెలిపారు.

ర్యాలీ సందడి మధ్య కార్యకర్తలు పార్టీ జెండాలతో ఊరేగి, మిఠాయిలు పంచుకుని సంబరాలు నిర్వహించారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి సరుకుల పంపిణీ

★ నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ



కీసర,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,08):నాగారం మున్సిపాలిటీ పరిధిలోని గోధుమకుంట, కరీంగూడ, బోగారం, రాంపల్లి దాయరా గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి సంవత్సరానికి సరిపడ సబ్బులు, నూనెలు, బట్టలు, ఇతర అవసరమైన సామగ్రి పంపిణీ చేయబడింది.ఈ కార్యక్రమాన్ని నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి శనివారం ప్రారంభించి, గ్రామపంచాయతీ సిబ్బందికి సరుకులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి , ఆర్ఐ ధర్మారెడ్డి పాల్గొన్నారు.సిబ్బంది ఈ సహాయాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, మున్సిపాలిటీ తరపున ఇలాంటి సహాయ కార్యక్రమాలు కొనసాగించాలని అభిప్రాయపడ్డారు.

# గ్యాస్ సిలిండర్ లీకై ముగ్గురికి తీవ్ర గాయాలు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08)ఃప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ లీకై ఓ ఇంట్లో ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన కుల్కచర్ల మండలం పరిధిలోని గోరిగడ్డ తండాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...శనివారం ఉదయం ఇంట్లో వంట చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై పాండు, గణేష్, దేవీకి ముగ్గురికి తీవ్ర గాయాలైనవి వెంటనే 108 సిబ్బందికి సమాచారం అందించారు. అక్కడికి చేరుకొని వారిని వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం క్షేమంగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు.



# ద్విచక్ర వాహనం, బస్సు ఢీ, వ్యక్తి మృతి....



కోటపల్లి, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 8): ద్విచక్ర వాహనం - బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన కోట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిన్నారం గ్రామానికి చెందిన పరమటి బందయ్య(52 ) , బందయ్య తన టీవీఎస్ ఎక్సెల్ వాహనం మీద జిన్నారం చౌరస్తా నుండి జిన్నారం వైపు వస్తుండగా అదే సమయం లో ఆర్టీసీ స్సు వికారాబాద్ వైపు నుండి కోట్ పల్లి కి ఎదురుగా వస్తున్న సమయంలో బందయ్య బస్సు వెనక టైర్ కింద పడటం తో బండయ్య తల పగిలి అక్కడికి అక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.మృతుడి భార్య పద్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కోట్ పల్లి ఎస్ఐ గఫార్ తెలియజేశారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య...



కోటపల్లి,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 8):పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసు కున్న సంఘటన కోట్ పల్లి పోలీస్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మోత్కుపల్లి గ్రామనికి చెందిన బైండ్ల లక్ష్మయ్య (67) సం.లు గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆయన జీవితం మీద విరక్తి చెంది శుక్రవారం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వికారాబాద్ ప్రభుత్వ ఆనుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా హాస్పటల్‌కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు డాక్టర్ లు తెలిపారు. మృతుడి కొడుకు సురేందర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గఫార్ తెలిపారు.

# రాష్ట్రంలో చేపట్టిన కులగణన, ఎస్సీ వర్గీకరణ దేశానికి ఆదర్శం

**– గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి బాలగోని వెంకటేష్ గౌడ్**



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 08) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, కులగణన చేపట్టిన తీరు దేశానికి ఆదర్శమని తెలంగాణ గౌడ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి బాలగోని వెంకటేష్ గౌడ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ తన వ్యక్తిగత కార్యలయంలో విలేకర్లతో మాట్లాడుతూ కులగణన విజయవంతం చేసి శాసనసభ సాక్షిగా బహిర్గతం చేసిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు లేని పోని విమర్శలు చేయడం విడ్డూరుంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా తీసుకున్న రెండు అంశాలలో ప్రభుత్వం నిర్ణయం హర్షించదగిన విషయమని గుర్తు చేశారు. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎదిరి చూస్తున్న వారికి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించి జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషనర్ సిఫారస్‌ల మేరకు సామాజిక, ఆర్థిక విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో ప్రాతినిధ్యం ఆధారంగా మూడు గ్రూపులుగా విభజించి రిజర్వేషన్లు అందించడం హర్షనీయమని అన్నారు. కులగణనను బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు జీర్ణించుకోలేక పోతున్నాయని, అందుకు చౌకబారు విమర్శలు చేస్తున్నారన్ని, ఇది దేశానికి నమూనగా నిలవనుందని పేర్కొన్నారు.

# నేడు నమో కెఎస్ఆర్ వాలీబాల్ టోర్నమెంట్




కోటపల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08): కోటపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో ఈనెల 9న (ఆదివారం ) కోటపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కందూరి శివకుమార్ సౌజన్యంతో నమో కె ఎస్ ఆర్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్, వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు లు పాల్గొననున్నారని ఆర్గనైజర్లు తలారి రాజు, కిషోర్ లు తెలిపారు. ఈ టోర్నమెంటు లో కోటపల్లి, బంట్వారం, పెద్దముల్, మోమిన్పేట్, మర్పల్లి మండలాల వారు మాత్రమే ఆడేందుకు అవకాశం ఉందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు 9398352185, 9177333142 నంబర్లకు సంప్రదించి టీం వివరాలను నమోదు చేసుకోగలరు. ఎంట్రీ ఫీజు 250 రూపాయలు చెల్లించి 8వ తేదీ సాయంత్రం 6 గంటలలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. ఇందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతి కింద 10,000(పదివేలు ), రెండవ బహుమతి కింద 5000 (ఐదు వేలు) నగదు అందించనున్నట్లు ప్రకటించారు. ఒక టీం లో ఆడిన అభ్యర్థులు మరో టీం లో ఆడడం చెల్లదని, ఎంపైర్ దే తుది నిర్ణయం అన్నారు. ఈ ఆటలో రూల్స్ ను బ్రేక్ చేసే టీము ఏదైనా డిస్క్వాలిఫై చేయడం జరుగుతుందని ఆర్గనైజర్లు తెలిపారు.

# మేడ్చల్‌లో ఫిబ్రవరి 10న అప్రెంటిస్ – జాబ్ మేళా

**జిల్లా ఉపాధి కల్పనాధికారిణి యం. రాధికా**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08)ః మేడ్చల్ జిల్లా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి.ఐ)లో ఫిబ్రవరి 10న ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్‌షిప్ మరియు జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేళాలో ష్నైడర్ ఎలక్ట్రిక్, రాణె ఇంజిన్ వాల్వ్, ఫెనెస్టా, మేఘా ఇంజనీరింగ్, రాక్ వెల్, మహీంద్ర, మేధ ఇంజనీరింగ్ తదితర ప్రముఖ బహుళజాతీయ సంస్థలు పాల్గొంటాయి.ఈ మేళాలో 800కి పైగా ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయనున్నారు. పదో తరగతి లేదా ఐ.టి.ఐ పూర్తి చేసిన అభ్యర్థులు హాజరు కావచ్చు.

ముఖ్యమైన వివరాలు: ★ తేదీ: ఫిబ్రవరి 10 సమయం: ఉదయం 9:30 గంటలకు ★ స్థలం: మేడ్చల్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి.ఐ)

అవసరమైన పత్రాలు: ★ పదో తరగతి / ఐ.టి.ఐ సర్టిఫికెట్

★ ఆధార్ కార్డు ★ పాన్ కార్డుసేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్ (ఈ పత్రాల 2 సెట్ల జిరాక్స్ కాపీలను తీసుకురావాలి.)ఈ అవకాశాన్ని యువత వినియోగించుకొని ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. రాధికా పత్రిక ప్రకటనలో తెలిపారు.

## ఢిల్లీలో బిజెపి విజయం... ఘట్‌కేసర్‌లో ఆ పార్టీ నేతల సంబరాలు



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 08): ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం పట్ల ఘట్‌కేసర్‌లో ఆ పార్టీ నేతలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, ఆ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో బాణసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి.హనుమాన్, గుండ్ల బాలరాజు, కోటేశ్వరరావు, రామతీర్థ, విక్రాంత్‌రెడ్డి, మధుసూదన్‌గౌడ్, వీరేశం, చంద్రశేఖర్, సిద్ధిరాజ్, కృష్ణయాదవ్, మమతశర్మ, అంజనేయులు, బాల్‌రాజ్, చెరుపల్లి చంద్రకళ, ఆకుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ కమిషన్ తెలంగాణ స్టేట్ చైర్మన్‌గా బాషగళ్ల విజయ్‌కుమార్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 08): నేషనల్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ కమిషన్ తెలంగాణ స్టేట్ చైర్మన్‌గా బాషగళ్ల విజయ్‌కుమార్‌ను నియమించారు. మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ ప్రతాప్‌సింగారంకు చెందిన బాషగళ్ల విజయ్‌కుమార్ యంటీ కరప్షన్ బోర్డు డైరక్టర్‌గా చేస్తున్న కృషిని గుర్తించి ఎన్‌సిఐసి స్టేట్ చైర్మన్‌గా నియమించారు. ఈ మేరకు జాతీయ చైర్మన్ బహదర్ సింగ్ గిల్ నియామక ఉత్తర్వును జారీ చేసి ఆయనకు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుతున్న అన్ని రకాల నేరాలను అరికట్టడంలో కృషి చేస్తూ, ఈ సమాచారాన్ని కేంద్రానికి చేరవేస్తానన్నారు. తనను కమిషన్ స్టేట్ చైర్మన్‌గా నియమించిన ఎన్‌సిఐసి ఫౌండేషన్ జాతీయ చైర్మన్ బహదర్ సింగ్ గిల్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గాజీపూర్‌లో ఉచిత వైద్య శిబిరం




పెద్దేముల్ , మేజర్ న్యూస్ (పిబ్రవరి 08): పోలార్ కంపేని సెంబ్‌కార్ఫ్, షేర్ఎన్‌జీవో అధ్వర్యంలో శనివారం పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు.గ్రామంలోని శివాలయంతో పాటు గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద రెండు వైద్య శిభిరాలు ఏర్పాటు చేశారు.సుమారు 200లకు పైగా మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు.గ్రామస్థులకు షుగర్, బీపీతో పాటు పలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మాత్రలు పంపిణి చేశారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
9 ఫిబ్రవరి 2025

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి : సిని నటి మంచు లక్ష్మీ

★ దేవేంద్ర విద్యాలయంలో ఐఐటి ప్రారంభిస్తాం : డైరెక్టర్ విజయేందర్‌గౌడ్




మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 8): విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని సినినటి మంచు లక్ష్మీ అన్నారు. శుక్రవారం రాత్రి తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రం దేవేంద్ర విద్యాలయలంలో 19వ వార్షికోత్సవ కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా మంచు లక్ష్మీ మాట్లాడుతూ.. హైదరాబాద్ ఎక్కడ కుడా ఇంత మంచి స్కూల్ లేదని, క్రీడాలలో , డాన్స్‌లో చదువులో దేవేంద్ర విద్యాలయం ముందు ఉందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు ఉన్న అభిరుచులను గుర్తుంచి అదే బాటలో నడిచే విధంగా ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులకు గొప్ప వ్యక్తుల గురించి తెలిపి వారి కంటే గొప్పగా తయారు చేయాలని తెలిపారు.

దేవేంద్ర విద్యాలయ డైరెక్టర్ తూళ్ల విజయేందర్ గౌడ్ మాట్లాడుతూ... తల్లిందండ్రుల కోరిక మేరకు వచ్చే సంవత్సరం నుండి ఐఐటిని , ఆడిటోరియం ప్రారంభిస్తామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణిదెల సుష్మిత, అనురాధ రమేష్ , తూళ్ల డాక్టర్ వినేయేందం గౌడ్,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల విరేందర్‌గౌడ్, ప్రిన్సిపల్ మాధవిశాస్త్రి వైస్ ప్రిన్సిపల్ ఉషారాణి, ఇంచార్జీ ఇక్బాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మక విజయం

★డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయి – శ్రీరాములు అందెల



బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 08):ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అక్కడ ప్రజలు అద్భుతమైన తీర్పునిచ్చారని భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మక విజయం సాధించిందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, అరవింద్ కిజ్రివాల్ హామీలను ప్రజలు నమ్మలేదని అన్నారు. కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో తాజా ఫలితాలను బట్టి యావత్ ప్రజలందరికీ అర్థమవుతోందన్నారు. ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో విజయం సాధించడం హర్షనీయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మరియు ఆప్ దిమ ఎన్ని రకాలుగా ప్రచారాలు చేసిన ప్రజలు వారిని తిరస్కరించి డబుల్ ఇంజన్ సర్కార్ కావాలనుకున్నారని, గత పార్లమెంట్ ఎన్నికల్లోను ఢిల్లీ ప్రజలు బిజెపి కి పూర్తి మద్దతుని ఇచ్చారని గుర్తు చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా అందెల శ్రీరాములు తెలియజేశారు.

## భారతదేశ రాజధాని ఢిల్లీలో బిజెపి పార్టీ ఘన విజయం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 08): భారతదేశ రాజధాని ఢిల్లీ లో బిజేపీ పార్టీ విజయకేతనం ఎగరవేసిన శుభ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేలుస్తూ సంబరాలు నిర్వహించారు. ఆమ్‌ఆద్మీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు చీపురుకట్టుతో ఊడ్చిపడేసారని హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధికి దేశ ప్రజలు పట్టం కడుతున్నారన్నారు. రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రంలోనూ బిజెపి జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలను ప్రజలు తిప్పి కొట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ గణ విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి, ఏనుగు రాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, నిమ్మల శ్రీకాంత్ గౌడ్, రామోజీ శ్రీశైలం చారి,గౌర శ్రీనివాస్, గూడపు ఇంద్రసేన, చిత్రం శ్రీనివాస్, శివరాంరెడ్డి, రాంబాబు, జగదీశ్వర్ రాజు, కుంటి భాస్కర్, అంకంగారి శ్రీనివాస్ గౌడ్, లాలా సందీప్, నివేదిత, మహేందర్, బాలమణి, పద్మ, అర్చన, మీనాక్షి, సైదులు, లక్ష్మణ్, అరవింద్, ప్రవీణ్ గౌడ్, శ్రీశైలం యాదవ్, సతీష్ నంద, రవితేజ, మధు తేజ, లక్ష్మీనారాయణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి

## –రావులపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 8): గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రావులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో ఎన్‌ఆర్‌జీఎస్, ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10లక్షలతో సీసీ రోడ్డు పనులను శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రావులపల్లి గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య నాయకత్వంలో గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాభివృద్ధి పాటుపడుతానని చెప్పారు. గ్రామంలో ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మోకిల కిష్టయ్య, మాజీ సర్పంచ్ గోటురి బాలయ్య, కావలి బుచ్చయ్య, పట్లోళ్ల హన్మంత్‌రెడ్డి, బాల్‌రాజ్, మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ బూర్ల మహేష్, మాజీ వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## తీన్మార్ మల్లన్న నోరు అదుపులో పెట్టుకో..!

★రెడ్డిల జోలికి వస్తే సహించేది లేదు : టిడిపి సీనియర్ నేత వంకాయల శ్రీనివాస్‌రెడ్డి



నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08): రెడ్డి సామాజికవర్గాన్ని పరుష పదజాలంతో దూషించిన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని నందిగామ మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత వంకాయల శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. పాత్రికేయులుగా, శాసనమండలి సభ్యులుగా గౌరవప్రదమైన బాధ్యతల్లో ఉన్న తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజికవర్గం పట్ల సమాజంలో విభేధాలు రగిల్చేలా వ్యవహరించడం సరికాదని ఆయన హితవుపలికారు. రాజకీయ లబ్ధి కొరకు బీసీ నినాదం ఎత్తుకొని అన్నాతమ్ముల్లా కలిసుంటున్న ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నాడని ఆరోపించారు. తీన్మార్ మల్లన్న నోరు అదుపులో పెట్టుకోవాలని, రెడ్డిల జోలికి వస్తే సహించేది లేదని శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. రెడ్డి సామాజికవర్గం పట్ల ఆయన చేసిన వ్యాఖ్యలను మల్లన్న వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఈ నెల 10న చలో హైద్రాబాద్ విజయవంతం చేయాలి

### సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్



కందుకూరు,మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 08): ఈ నెల 10న చలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ కోరారు. శనివారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ... ప్రజా సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆశాలు, మధ్యాహ్న భోజన, గ్రామపంచాయతీ, వివోఏలు, అంగన్వాడీ, ఆటో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని చలో హైద్రాబాద్‌ను విజయంవంతం చేయాలని ఆయన కోరారు.

## తుక్కుగూడలో విజయోత్సవ సంబరాలు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 8):దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘనవిజయం సాధించడంతో తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు బరిగెల హేమలత రాజు గౌడ్ ఆధ్వర్యంలో నేతాజీ చౌరస్తా లో విజయోత్సవ సంబరం టపాసులు పేలుస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హేమలతరాజుగౌడ్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం బీజేపీ పార్టీ చేస్తున్న అభివృద్ధికి దేశ ప్రజలు పట్టం కట్టారని,రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రంలోనూ బిజెపి జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలను ప్రజలు తిప్పి కొట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ ఘణ విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాజమోని రాజు, బిజెపి సుధాకర్, వెంకటేష్ గౌడ్, జి దేవేందర్,బీజేవైఎం నాయకులు తదితరులు

## క్రీడాలతో శారీరక ఉల్లాసం : మాజీ కౌన్సిలర్ రవినాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 8): చదువుతోపాటు క్రీడాలతో శారీరక ఉల్లాసంగా ఉంటారని మాజీ కౌన్సిలర్ బాదావత్ రవినాయక్ అన్నారు. శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలోని బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ పాఠశాలకు చెందిన శివ కరాటేలో ప్రతిభ చూపినందుకు ఇంటర్నేషనల్ బ్లాక్ బెల్ట్‌ను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల పట్ల అసక్తి కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకట్‌రామ్, శ్రీధర్‌రెడ్డి, కోచ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం



జిల్లేడు చౌదరి గూడ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి): మండల పరిధిలోని తుమ్మలపల్లి పాఠశాలలో శనివారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి తమ తోటి విద్యార్థులకు చక్కని విద్యా భోధన చేశారు. డిఈఓగా నందిని, ఎంఈ ఓగా కిరణ్ కుమార్ రెడ్డి,మోహన్ చారి, కాంప్లెక్స్ హెచ్ ఎమ్ గా ఆనుష, హెచ్ ఎం గా దీపక్ తమ విధులను సమర్థ వంతంగా నిర్వర్తించారు. ఉపాధ్యాయులుగా శంకర్,చిదానంద,రంజిత్ కుమార్ గౌడ్,గీత లు విద్యా భోధన చేశారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికీ అందించాలి

★అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి






ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరికీ అందించే విధంగా మండల అధికారులు విశేష కృషి చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం ఆమనగల్ పురపాలక కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆమనగల్ మండలం నుంచి తలకొండపల్లి వరకు నిర్మిస్తున్న రోడ్డును అధికారులు త్వరగా తిన పూర్తి చేయాలని కోరారు ఏమైనా సమస్యలు ఉంటే కూర్చొని పరిష్కరించుకోవాలని అధికారులను ఆదేశించారు రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వ పరిహారం అందించడంతోపాటు ఇందిరమ్మ పక్కా గృహాలు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆమనగల్ పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో పోలీస్ స్టేషన్ కి సంబంధించిన స్థలం రోడ్డు విస్తరణకు అవసరం ఉందని వెంటనే అధికారులు ప్రక్రియను ప్రారంభించాలని ఆయన కోరారు ఏవైనా సమస్యలు ఉంటే పోలీసు ఉన్నత అధికారులతో తాను మాట్లాడతానని హామీ ఇచ్చారు అందరి సమక్షంలోనే సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, షాద్నగర్ ఏసిపి రంగస్వామి తో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే అధికారులు తన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణం తో ఆమనగల్లు ప్రాంతం మరింత అభివృద్ధి చెందడం జరుగుతుందని పెద్దపెద్ద వ్యాపారవేత్తలు ఇక్కడ పెట్టుబడులు పెట్టడం జరుగుతుందని అందరికీ ఉపాధి లభిస్తుందని గుర్తు చేశారు. రుణమాఫీ కానీ రైతుల వివరాలు ఇవ్వాలని అధికారులు ఆదేశించారు. అదేవిధంగా ఆమనగల్లులో ట్రాన్స్ఫార్మర్ల రిపేరింగ్ సెంటర్ కు అవసరం ఉన్న రైతులకు మాత్రమే రిపేర్ చేసి ఇవ్వాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఆమనగల్ పురపాలక సమీపంలో హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూములలో ట్రామా సెంటర్, స్కిల్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సమీక్ష సమావేశంలో తహసిల్దార్ లలిత, ఎంపీడీవో కుసుమ మాధురి, వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, కమిషనర్ శంకర్ నాయక్ వివిధ శాఖల అధికారులు పంచాయతీరాజ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు

# నర్సప్పగూడ మైసమ్మ దేవాలయానికి విరివిగా విరాళాలు

★ఆలయ నిర్మాణానికి కొత్తూర్ మాజీ ఎంపిపి మధుసూధన్‌రెడ్డి రూ. **51,116**ల విరాళం

★మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్ రూ. **2**లక్షల విరాళానికి హామి, రూ. **100 111**ల విరాళం అవందజేసిన కడపవాసి కంచి సురేంద్రనాథ్





నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08): నందిగామ మండలం నర్సప్పగూడలో చేపట్టిన మైసమ్మ దేవాలయ నిర్మాణానికి భక్తులు, మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నేతలు, దాతలు విరివిగా విరాళాలు అందజేస్తున్నారు. ఈ మేరకు ఆలయనిర్మాణ కర్తలు శనివారం కొత్తూర్ మాజీ ఎంపిపి పిన్నింటి మధుసూధన్‌రెడ్డిని సంప్రదించగా స్పందించిన ఆయన అమ్మవారి ఆలయ నిర్మాణానికి 51వేల నూటపదహారు రూపాయల విరాళం అందజేసినట్లు నిర్మాణ కర్తలు తెలిపారు. అదేవిధంగా ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్‌ను సంపందించగా అమ్మవారి ఆలయ నిర్మాణానికి తనవంతుగా 2లక్షల రూపాయల విరాళం అందజేస్తానని హామి ఇచ్చారని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడపకు చెందిన కంచి సురేంద్రనాథ్ దంపతులు మైసమ్మ దేవాలయ నిర్మాణానికి తమవంతుగా ఒక లక్షా నూటపదకొండు రూపాయల విరాళం అందజేసినట్లు నిర్మాణ కర్తలు వివరించారు. విరాళదాతలకు ఈ సందర్భంగా గ్రామస్థుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణకర్తలు, గ్రామస్థులు, మాజీ ప్రజాప్రతినిధులు కాట్న సురేందర్, నీరటి రవీందర్, కావలి నర్సింహులు, కాట్న శేఖర్, కాట్న శ్రీనివాస్, ఎత్తిన బీరప్ప, నీరటి సురేందర్, జెగ్గ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో స్థానిక సందడి




మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08) : స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న సంకేతాలతో పల్లెల్లో అభ్యర్థుల సందడి మొదలైంది. ఏడాదిగా గ్రామాల్లో సర్పంచులు లేక పాలన కుంటుపడిందని, వెంటనే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే సంక్షేమ పథకాలు , బీసీ కులగణన వంటి అంశాలపై ఇప్పటికే స్పష్టత ఇవ్వడంతో నోటిఫికేషన్ వెలువడుతుందని ఆశిస్తున్నారు. దీనికి తోడు అధికారుల హడావుడి మొదలైంది.పంచాయతీ కార్యాలయాల వద్ద తాజాగా ఓటరు జాబితాలను ప్రదర్శించారు.

★ రిజర్వేషన్లపై సందిగ్ధం :

రాష్ట్రంలో పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్లపై ఇంకా స్పష్టత రాలేదు. అసెంబ్లీలో పంచాయతీ సవరణ బిల్లును ఆమోదించినప్పటికి ఇప్పటి వరకున్న రిజర్వేషన్లు రెండోసారి వర్తిస్తాయా లేదా అన్నది స్పష్టత రాలేదు. వీటిపై ప్రభుత్వ నిర్ణయం వెలువడాల్సి ఉంది. గ్రామాల్లో మాత్రం అధికార పార్టీతో పాటు విపక్ష పార్టీల అభ్యర్థులు ఎవరనేది అవగాహనకు వస్తున్నారు. గత ఎన్నికల్లో జనరల్ ఉన్న చోట అదే రిజర్వేషన్ కొనసాగితే ఎవరుండాలి, బీసీ, ఎస్సీగా మారితే అభ్యర్థులెవరో గ్రామ పార్టీలో నిర్ణయం తీసుకుంటూ లెక్కలు కడుతున్నారు. కొన్ని చోట్ల వారి మధ్యే పోటీ నెలకొంటున్న గ్రామాలు లేకపోలేదు. వీరిని సమన్వయం చేసేందుకు ఎమ్మెల్యే గ్రామాలపై దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీలు మారిన వారికి కాకుండా ఇంతకాలం పార్టీలోనే ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యేపై ఒత్తిడి తెస్తూ గ్రామాల్లో వేడి పుట్టిస్తున్నారు.

★ అధికారంపై ధీమాతో కాంగ్రెస్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఈ సారి అన్ని మెజార్టీ గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులే గెలుస్తారనే ధీమాగా ఉన్నారు. ఏడాది పాలనలో ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో పెరిగిన వ్యతిరేకత వల్ల స్థానిక ఎన్నికల్లో తమకు విజయం దక్కుతుందని ప్రతిపక్ష పార్టీలు అంచనా వేస్తున్నాయి. అయితే ప్రజాప్రజావ్యతిరేకత తమకు అనుకూలంగా మారుతుందన్న ఆశలో బీఆర్ఎస్, సీపీఎం, బీజేపీ పార్టీలు ఉన్నాయి.

★ పట్టు సాధించాలని బీఆర్ఎస్..

శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో ఓటమిపాలైన బీఆర్ఎస్.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు సాధించాలన్న కసితో ఉంది. పదేళ్ల అధికారం కోల్పోయాక జరుగుతున్న మొదటి స్థానిక ఎన్నికలను బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పలుమార్లు జరిపిన సమీక్షలో దిశనిర్దేశం చేశారు. ఎలాగైనా మెజారిటీ గ్రామాలలో తమ అభ్యర్థులు గెలవాలనే పట్టుదలతో వ్యూహాత్మకంగా పార్టీ కేడర్‌తో ఇప్పటికే సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రజల నాడిని తెలుసుకోవాలని కార్యకర్తలు, నాయకులకు పార్టీ నాయకత్వం అంతర్గతంగా దిశా నిర్దేశం చేస్తోంది.

# చీర్యాల గ్రామంలో ట్రినిటీ ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరం

150 మందికి వైద్య సేవలు గ్రామస్థుల హర్షం




కీసర, మేజర్ న్యూస్(ఫిబ్రవరి,08)ఃచీర్యాల గ్రామంలో ట్రినిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో 150 మంది గ్రామస్తులు ప్రాథమిక ఆరోగ్య సేవలను పొందారు.ఈ కార్యక్రమాన్ని శ్రీనివాస్ రెడ్డి (సింగిల్ విండో డైరెక్టర్), కోలా కృష్ణ యాదవ్ (మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు), శ్రీనివాస్ గౌడ్ (ఇందిరమ్మ కమిటీ సభ్యుడు – సీనియర్ నేత), మధు యాదవ్ (చీర్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు), శ్రీనివాస్ ముదిరాజ్, సుమన్ రెడ్డి (ఇందిరమ్మ కమిటీ సభ్యులు), వార్డు అధికారులు అమర్ నాథ్,నారాయణ గౌడ్ లు ప్రారంభించి, ట్రినిటీ ఆసుపత్రి సమాజ సేవా దృక్పథాన్ని అభినందించారు.

★ఉచిత వైద్య సేవలు......

★ ఉచిత పరీక్షలు: రక్తపోటు (బిపి), షుగర్, కొలెస్ట్రాల్ టెస్టులు

★ వైద్యుల సమీక్షలు: అనుభవజ్ఞులైన వైద్యుల సూచనలు

★ వైద్య బృందం: డాక్టర్ ఎస్.డి.ఎస్. రాజు, డాక్టర్ ప్రగతి నేతృత్వంలో వైద్య సేవలు

ఈ శిబిరాన్ని ట్రినిటీ ఆసుపత్రి నిర్వాహకులు ఎలిజబెత్ , అమృత్ రాజ్, క్యాంప్ మేనేజర్ కార్తిక్ సమర్థంగా పర్యవేక్షించారు. 150 మందికి వైద్య సేవలు లభించడం గ్రామస్థులకు మేలు చేసిందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

★కమ్యూనిటీ ఆరోగ్యానికి నిబద్ధత....

ట్రినిటీ ఆసుపత్రి తన సామాజిక బాధ్యతగా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చింది.

# విద్యార్థులకు ప్రత్యక్ష ఎన్నికల పట్ల అవగాహన కల్పించడం అభినందనీయం

★మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్




కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08)ఃవిద్యార్థులకు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్ అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలో ఇప్పాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మక్ పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్ మాట్లాడుతూ... ఇప్పాయపల్లి విద్యార్థులు అంటేనే ఒక ప్రత్యేకమైన సిద్ధ రానున్న రోజుల్లో విద్యార్థులకు మాక్ పోలింగ్ పై పలు సూచనలు రాజ్యాంగంలో ఓటు హక్కు చాలా ముఖ్యమైనది దీనిపై మీరు పొందిన అనుభవాన్ని మీ తల్లిదండ్రులకు తెలిపే విధంగా ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఇప్పాయిపల్లి లో పదవ తరగతి లో ఉన్న విద్యార్థులు అందరు కూడా 10/10 సాధించి మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మీ గ్రామంలో మీ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సాంఘిక శాస్త్రం ఫోరం అధ్యక్షులు వెంకటయ్య, కుసుమసముద్రం ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, స్థానిక ప్రధానోపాధ్యాయులు పాండురంగయ్య, ఉపాధ్యాయులు శ్యాంసుందర్, సరిత, రుక్మిణి, శివశంకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

